

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 408 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 2 మే 2025 | వెల : 4/-

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



# వాళ్ల వలలో పడొద్దు

## పంతాలకు పోయి సమ్మె చేయొద్దు

- తెలంగాణ ఆర్టీసీ ఇప్పుడిప్పుడే లాభాల బాటలో పయనిస్తోంది
- ఇది మీ సంస్థ. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉంది
- రాష్ట్రంలో గత పదేళ్లు ఆర్థిక దోపిడీ జరిగింది
- ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి
- కేసీఆర్ మాటలు నమ్మి మోసపోవద్దు
- మాజీ సీఎం కేసీఆర్ రూ.8.15 లక్షల కోట్లు అప్పు చేసి పదవి దిగి వెళ్లిపోయారు
- ఆ డబ్బులన్నీ ఎక్కడికి పోయాయో ఆనవాళ్లు తెలియడం లేదు
- ప్రభుత్వానికి ప్రతినెలా రూ.18 వేల కోట్ల ఆదాయం వస్తోంది
- గత ప్రభుత్వం చేసిన అప్పులపై కిస్తీలకు రూ.6 వేల కోట్లు పోతోంది
- ప్రతి నెలా ఉద్యోగుల జీతభత్యాలకే రూ.6 వేల కోట్లు పోతోంది.

**హైదరాబాద్**

మాజీ సీఎం కేసీఆర్ రూ.8.15 లక్షల కోట్ల అప్పు చేసి పదవి దిగి వెళ్లిపోయారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఆ డబ్బులన్నీ ఎక్కడికి పోయాయో ఆనవాళ్లు తెలియడం లేదన్నారు. కేసీఆర్ చేసిన అప్పుల వడ్డీలు చెల్లించేందుకే రూ.1.58 లక్షల కోట్లు అప్పు చేయాల్సి వచ్చిందన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మే డే వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. " కేసీఆర్ రూ. లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసి కాళేశ్వరం నిర్మిస్తే.. అది మూడేళ్లకే కూలిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1000 గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తున్నాం. తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. సమ్మె యోచనలో ఉన్న ఆర్టీసీ ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమ్మె ఆలోచన వీడాలని.. ఏదైనా సమస్యలు ఉంటే చర్చిద్దామని.. సమ్మె పోటు రాష్ట్రానికి నష్టం చేస్తుందని అన్నారాయన. రవీంద్రభారతిలో గురువారం జరిగిన మేడే ఉత్సవాలలో ఆయన మాట్లాడుతూ.. - మిగతా3లో

## కులగణనలో దేశానికే ఆదర్శం

- తెలంగాణ మోడల్ తీసుకోండి
- జన గణనలో కుల గణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయం
- ఈ విషయంలో దేశానికి మార్గదర్శకంగా నిలిచాం
- దేశంలో అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయి.




## మీకు అండగా ఉంటాం

- ఉగ్రవాదంపై ప్రపంచం గుడ్డిగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయి
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే చర్యలను తాము మద్దతిస్తాం
- ఉగ్రవాదంపై భారత్ కు రక్షణ చర్యలు తీసుకునే హక్కు ఉంది
- భారత్‌కు అమెరికా అండగా నిలబడుతుంది
- భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొంది
- ఆ దేశ రక్షణ కార్యదర్శి స్పష్టం చేసిన సంగతిని రాజ్ నాథ్ సింగ్ 'ఎక్స్' వేదికగా వెల్లడి



## కర్రెగుట్టలపై సాయుధ బలగాలు

- మావోయిస్టుల కోసం అన్నివైపులా నుంచి గాలింపు
- ఆపరేషన్ కగార్‌లో భాగంగా పది రోజులుగా సాయుధ బలగాలు కూంబింగ్
- కర్రెగుట్టలలో 20వేల మంది సాయుధ బలగాలు అన్ని వైపుల నుంచి భారీగా సెర్చ్ ఆపరేషన్

**ములుగు**

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రె గుట్టలను భద్రతా బలగాలు పూర్తిగా స్వాధీనపర్చుకున్నాయి. మావోయిస్టుల కోసం అన్నివైపులా నుంచి గాలింపు కొనసాగిస్తున్నాయి. వేల సంఖ్యలో మావోయిస్టులు తలదాచుకున్నారన్న సమాచారంతో.. ఆపరేషన్ కగార్‌లో భాగంగా పది - మిగతా3లో

## తెలుగులో జవాబులు.. మార్కుల కేటాయింపుపై స్పష్టత ఇవ్వండి

- గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ పలువురు అభ్యర్థులు పిటిషన్ల దాఖలు
- తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా తమిళంలోనే మాట్లాడతారు
- "ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్-1 పరీక్ష రాసిన వారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ప్రధాన ఆరోపణ.
- మెయిన్స్ మూల్యాంకనంలో అనుసరించే ప్రాతిపదిక, మార్కుల కేటాయింపు విధానంపై వివరణ ఇవ్వాలి"



**హైదరాబాద్**

టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ పలువురు అభ్యర్థులు దాఖలుచేసిన పిటిషన్లపై గురువారం హైకోర్టు మరోసారి విచారణ చేపట్టింది. మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. పరీక్షా కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోసారి మూల్యాంకనం చేసేలా టీజీపీఎస్సీని ఆదేశించాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. కొంతమంది అభ్యర్థులు మెయిన్స్ ఫలితాలపై అపోహపడుతున్నారని కోర్టుకు తెలిపారు. నిపుణుల పర్యవేక్షణలోనే మూల్యాంకనం జరిగిందని వివరించారు. తెలుగులో జవాబులు రాసిన వాళ్లకు మార్కులు ఏవిధంగా కేటాయించారని టీజీపీఎస్సీని న్యాయస్థానం ప్రశ్నించగా... ఆయా సబ్జెక్టుల నిపుణులు మూల్యాంకనం చేసి మార్కులు కేటాయించారని తెలిపారు. ఇదే కేసులో బుధవారం కూడా విచారణ జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి - మిగతా3లో



## ఎవరినీ వదిలిపెట్టం..

- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వార్నింగ్!
- 1990 నుంచి కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని నడుపుతున్న వారిపై ప్రధాని మోదీ జీరో టాలరెన్స్ పాలసీని అవలంభించారు
- మన పౌరుల ప్రాణాలు బలిగొని ఉగ్రవాదులు యుద్ధంలో విజయం సాధించామనుకుంటే పొరపాటే
- ఉగ్రవాదం నిర్మూలించే వరకు తమ పోరాటం కొనసాగుతుంది
- ఇది మోదీ సర్కార్.. ఎవరినీ వదిలిపెట్టదు

# తెలంగాణలో కులగణన తూతూమంత్రమే

- రాహుల్, కాంగ్రెస్ పార్టీలకు భయపడి మేం నిర్ణయాలు తీసుకోం'
- స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోంది
- మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టింది
- హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోంది
- కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది




**ఢిల్లీ**

వచ్చే జనగణనలో కులగణన చేర్చుతూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం తర్వాత ప్రతిపక్ష పార్టీలు రాజకీయ నాటకాలకు తెరలేపుతున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి కుట్రలు, కుతంత్రాలు చేశారని, ముస్లింలందరినీ బీసీల్లో చేర్చారన్నారు కిషన్ రెడ్డి. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం తమ ఘనతేనని చెప్పుకుంటున్న కాంగ్రెస్ కు స్ట్రాంగ్ కౌంటరిచ్చారు కిషన్ రెడ్డి. తాము రాహుల్ గాంధీకో, కాంగ్రెస్‌కో భయపడి కులగణన నిర్ణయం తీసుకోలేదన్నారు. జనగణనపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఏమన్నారంటే.. జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర కేబినెట్ నిర్ణయించడం పట్ల.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఈ కులగణన చరిత్రపుటల్లో నిలిచిపోనుంది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తర్వాత - మిగతా3లో




## బర్త్, డెత్ రికార్డులతో ఓటరు జాబితా అనుసంధానం!

- కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం!
- ఓటరు జాబితాను ఖచ్చితత్వంతో అప్‌డేట్ చేసేందుకు వీలుంటుందని చెప్పింది.
- మరణాలకు సంబంధించిన డేటాను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి తీసుకోనున్నట్లు వెల్లడి
- నమోదైన మరణాలకు సంబంధించిన సమాచారం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు సకాలంలో అందే అవకాశం

# మీకు అండగా ఉంటాం

**ఢిల్లీ:** ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే చర్యలకు తాము అండగా ఉంటామని అమెరికా స్పష్టం చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సేకు భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ చేశారు. గురువారం హెగ్సే కు ఫోన్ చేసి మాట్లాడారు రాజ్‌నాథ్ సింగ్ . ఈ క్రమంలోనే పాకిస్తాన్ కు ఉగ్రవాదానికి మద్దతు ఇస్తుందనే చరిత్ర ఉందనే విషయాన్ని మరోసారి స్పష్టం చేశారు రాజ్ నాథ్. ఉగ్రవాదంపై ప్రపంచం గుడ్డిగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెగ్సే కు తెలిపారు రాజ్ నాథ్. దీనిలో భాగంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే చర్యలను తాము మద్దతిస్తామన్నారు హెగ్సే. ఉగ్రవాదంపై భారత్ కు రక్షణ చర్యలు తీసుకునే హక్కు ఉందని హెగ్సే పేర్కొన్నారు. భారత్‌కు అమెరికా అండగా నిలబడుతుందని ఆ దేశ రక్షణ కార్యదర్శి స్పష్టం చేసిన సంగతిని రాజ్ నాథ్ సింగ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.







**పాకిస్తాన్ కవ్వింపు చర్యలు..**

కాగా, నియంత్రణ రేఖ(ఎల్‌ఓసీ)తోపాటు అంతర్జాతీయ సరిహద్దు వెంబడి పాకిస్తాన్ సైన్యం కవ్వింపు చర్యలు ఆగడం లేదు. భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొంది. ఎల్‌వోసీ దగ్గర వరుసగా ఏడోరోజూ(గురువారం) పాక్ కాల్పులు జరిపింది. కుప్వారా, యూరి, అఖ్నూర్ సెక్టార్‌లో పాక్ కాల్పులను భారతసైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. ఎల్‌ఓసీ వెంబడి పాక్ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం ఇది వరుసగా ఏడోరోజు కావడం గమనార్హం. మరో వైపు అరేబియా సముద్రంలో యుద్ధవాతావరణం నెలకొంది. భారత్, పాకిస్థాన్‌లు యుద్ధనౌకలను మోహరించాయి. గుజరాత్ పోరుబందర్ వద్ద భారత్ యుద్ధనౌకలు.. సైనిక సన్నద్ధతలో భాగంగా విన్యాసాలు చేస్తున్నాయి. బుధవారం సైతం ఎల్‌ఓసీలో పాక్ కాల్పులు కొనసాగగా... భారత జవాన్లు ప్రభావవంతంగా బదులిచ్చారు. జమ్మూకశ్మీర్‌లో నాలుగు సరిహద్దు జిల్లాల్లో కవ్వింపు చర్యలు కొనసాగాయి. చిన్నపాటి ఆయుధాలతో కాల్పులు జరుపుతుండడంతో ప్రాణనష్టం జరగడం లేదని అధికారులు పేర్కొన్నారు. పహల్గాంలో ఉగ్రవాద దాడి జరిగిన తర్వాత పాకిస్తాన్‌పై భారత ప్రభుత్వం పలు ఆంక్షలు విధించింది. సింధూనది జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. దాంతో పాక్ సైన్యం ఆగ్రహంతో రగిలిపోతోంది. సరిహద్దులో భారత సైన్యమే లక్ష్యంగా నిత్యం కాల్పులకు దిగుతోంది. దీన్ని భారత్ సైన్యం ధీటుగా తిప్పికొడుతోంది. అదే సమయంలో పాకిస్తాన్ కవ్వింపు చర్యలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇప్పటికే భారత్ స్పష్టం చేసింది.

## సొంత ప్రపంచంలో బతుకుతున్నారు..

# బాబా రాందేవ్‌పై కోర్టు అసహనం

**ఢిల్లీ:** ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్‌పై ఢిల్లీ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. హమ్‌దార్ద్ సంస్థకి చెందిన రూ అఫ్జాపై మరో వీడియో విడుదల చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. తాము అలా చేయకూడదని ఆదేశించినప్పటికీ.. అవమానకరమైన వ్యాఖ్యలతో రూ అఫ్జాపై రామ్‌దేవ్ మరో కొత్త వీడియోను రూపొందించారని, ఇది కోర్టు ధిక్కారం కిందకు వస్తుందని పేర్కొంది.

రాందేవ్ బాబా కొత్త వీడియో విషయాన్ని హమ్‌దార్ద్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దానికి జస్టిస్ అమిత్ బన్సాల్ తీవ్రంగా స్పందిస్తూ.. రామ్‌దేవ్ ఎవరి నియంత్రణలో లేరని ఆయన చేష్టలు బట్టి అర్థమవుతోంది. ఆయన తన సొంత ప్రపంచంలో బతుకుతున్నారు అని వ్యాఖ్యానించారు. అయితే ఆయన తన ఆలోచనలను తనలోనే ఉంచుకోవాలని, వాటిని బయటకు వ్యక్తపరచవలసిన అవసరం లేదని జడ్జి వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో గతంలో ఇచ్చిన ఆదేశాలను ఆయన ఉల్లంఘించారనేది స్పష్టం అవుతోందని.. కాబట్టి కోర్టు ధిక్కరణ కింద ఆయనకు తమ ఎదుట హాజరు కావాలని నోటీసులు జారీ చేస్తామని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో.. తాజా వీడియోలను సోషల్ మీడియాలోని అన్ని ప్లాట్‌ఫారంల నుంచి తొలగిస్తామని బాబా రాందేవ్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. దీనికి సంబంధించిన వారంలోపు అఫిడవిట్ దాఖలు చేయాలని.. ఈ పిటిషన్‌పై శుక్రవారం మరోసారి వాదనలు వింటామని జస్టిస్ అమిత్ బన్సాల్ తెలిపారు. పతంజలికి చెందిన గులాబ్ షర్బత్‌ను ప్రచారం చేసే క్రమంలో.. హమ్‌దార్ద్ రూఅఫ్జాను తక్కువ చేస్తూ బాబా రామ్‌దేవ్ తీవ్ర చేష్టకు దిగారు. రూఅఫ్జా ద్వారా వచ్చే ఆదాయాన్ని మదర్సాలు, మసీదుల నిర్మాణానికి నిధులు సమకూర్చేందుకు వినియోగిస్తున్నారని రామ్‌దేవ్ ఆరోపించారు. షర్బత్ జీహాద్ అంటూ రూఅఫ్జాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అవి టాయిలెట్ క్లీనర్‌లని, వాటి నుంచి ప్రజలను రక్షించడమే తమ ఉద్దేశమంటూ వ్యాఖ్యానించారు.





అలాగే.. అదే ఈ గులాబ్ షర్బత్ (పతంజలి సంస్థకు చెందిన పానీయం) తాగితే.. గురుకులాలను నిర్మించవచ్చు. పతంజలి విశ్వవిద్యాలయాన్ని విస్తరించవచ్చని మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై విచారణ చేపట్టాల్సిందిగా హమ్‌దార్ద్ కోర్టును ఆశ్రయించింది. రామ్‌దేవ్ వ్యాఖ్యలు సమర్థించలేనివని, దిగ్భ్రాంతికి గురిచేశాయని ఏప్రిల్ 22న విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు కోర్టు వ్యాఖ్యానించింది. ప్రకటనలు, సోషల్‌మీడియా పోస్టులతో సహా ఆన్‌లైన్ కంటెంట్‌ను వెంటనే తొలగిస్తామని రామ్‌దేవ్ తరపున న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈహామీని ధృవీకరిస్తూ అఫిడవిట్ సమర్పించాలని కోర్టు ఆదేశించింది. అయినా కూడా ఆయన మరో వీడియో విడుదల చేయడంతో కోర్టు అగ్గిమీద గుగ్గిలం అయ్యింది. ఇదిలా ఉంటే.. పతాంజలి ఉత్పత్తుల విషయంలో రామ్‌దేవ్ బాబా కోర్టు మెట్లెక్కడం ఇదేం కొత్త కాదు. గతంలో తప్పుదోవ పట్టించే ప్రకటనల వ్యవహారంలో పతంజలి ఆయుర్వేద్ సంస్థ వ్యవస్థాపకులు రాందేవ్ బాబా, ఎండీ ఆచార్య బాలకృష్ణ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పిన సంగతి తెలిసిందే. ఆ ప్రకటనల కేసుపై సుప్రీంకోర్టులో విచారణ కూడా జరిగింది. ఇకపై అలాంటి యాడ్స్ ఇవ్వబోమని వారు కోర్టుకు విన్నవించారు. ఆ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం.. వారిపై ధిక్కరణ కేసును మూసివేసింది. అయితే, తమ ఆదేశాలను ఉల్లంఘిస్తే తీవ్ర చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ధర్మాసనం హెచ్చరించింది.

## పహల్గాం ఉగ్రదాడిపై విచారణ..

# పిటిషనర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం

**ఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడిపై న్యాయ విచారణ చేపట్టాలన్నా ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. పాకిస్తాన్‌పై ప్రతీకార చర్యలకు భారత సైనికులు సన్నద్ధమవుతున్నారు. ఈ సమయంలో భద్రతా బలగాల నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీయొద్దని సూచించింది. ఈ సందర్భంగా ఆ పిటిషన్ దాఖలు చేసిన పిటిషనర్‌పై సుప్రీంకోర్టు సుప్రీంకోర్టు జస్టిస్ సూర్యకాంత్,జస్టిస్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ఇది చాలా సున్నితమైన అంశం. ఈ సమయంలో భద్రతా బలగాల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయొద్దు. దేశం పట్ల బాధ్యతాయుతమైన విధిని నిర్వహించండి. మేము దర్యాప్తు చేసే నిపుణులం కాదు. దేశంలో ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి నడవాల్సిన తరుణమిది' అంటూ పిటీషనర్‌పై అసహనం వ్యక్తం చేసింది. అదే సమయంలో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సైతం పిటిషనర్‌ను హైకోర్టుకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వద్దని కోరారు. అనంతరం, సుప్రీంకోర్టు ఆదేశాలతో పిటిషనర్ తన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు.

**దేశం పట్ల మీకు బాధ్యత లేదా?**

సుప్రీంకోర్టు జస్టిస్ సూర్యకాంత్,జస్టిస్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి పిల్ దాఖలు చేసే ముందు బాధ్యతతో వ్యవహరించండి. మీకు దేశం పట్ల బాధ్యత ఉందా? అని ప్రశ్నించారు. అందుకు పిటిషనర్ మాట్లాడుతూ.. దేశంలో ఇతర రాష్ట్రాల్లో ఉన్న కాశ్మీరీ విద్యార్థుల భద్రతపై ఆందోళనతో ఈ పిల్ దాఖలు



చేసినట్లు తెలిపారు. పహల్గాం దాడి తర్వాత కాశ్మీరీ విద్యార్థులపై దాడులు పెరిగే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

**కాశ్మీరీ విద్యార్థుల కోసం**

అదే సమయంలో విద్యార్థులకు అండగా జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం తీసుకున్న చర్యల్ని ప్రస్తావించారు. పహల్గాం దాడి తర్వాత సీఎం ఒమర్ అబ్దుల్లా ఇతర రాష్ట్రాల్లో ఉన్న కాశ్మీరీ విద్యార్థుల రక్షణ దిశగా చర్యలు తీసుకున్నారని, జమ్మూ కశ్మీర్ మంత్రులను ఇతర రాష్ట్రాల మంత్రులతో సంప్రదింపులు జరపాలని ఆదేశించారనే విషయాన్ని గుర్తు చేశారు. అయితే ఆ పిల్‌పై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు విముఖత వ్యక్తం చేసింది. ఇది సరైన సమయం కాదు. ప్రతి పౌరుడు దేశానికి అండగా నిలుస్తున్న వేళలో ఇలాంటి పిల్‌లు దాఖలు చేయడం సరైన చర్య కాదు' అని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఖ

### ఎవరినీ వదిలిపెట్టం..



పహల్గాంలో దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వార్నింగ్ ఇచ్చారు. దాడికి కారణమైన ఎవరినీ వదిలిపెట్టమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు కేంద్రమంత్రి నివాళులర్పించారు. దేశ రాజధాని ఢిల్లీలో బోడో సామాజికవేత్త ఉపేంద్రనాథ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1990 నుంచి కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని నడుపుతున్న వారిపై ప్రధాని మోదీ జీరో టాలరెన్స్ పాలసీని అవలంభించారన్నారు. ప్రభుత్వం వారిపై బలంగా పోరాడుతుందన్నారు. మన పౌరుల ప్రాణాలు బలిగొని ఉగ్రవాదులు యుద్ధంలో విజయం సాధించామనుకుంటే పొరపాటేనన్నారు. ఉగ్రవాదం నిర్మూలించే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఇది మోదీ సర్కార్ అనీ.. ఎవరినీ వదిలిపెట్టదని హెచ్చరించారు. ఈ దుశ్చర్యకు పాల్పడ్డ వారికి తప్పనిసరిగా శిక్ష పడుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అది ఈశాన్య ప్రాంతమైనా.. వామపక్ష తీవ్రవాదం ఉన్న ప్రాంతం అయినా, కశ్మీర్‌పై ఉగ్రవాద నీడ అయినా ప్రభుత్వం అందరికీ బలమైన సమాధానం ఇస్తుందన్నారు. ఎవరినీ వదిలిపెట్టబోమని.. దేశంలోని ప్రతి అంగుళం నుంచి ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని సంకల్పించినట్లు పేర్కొన్నారు. ఈ పోరాటంలో 140 మంది భారతీయులే కాకుండా ప్రపంచం మొత్తం భారత్‌లో నిలుస్తుందన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రపంచంలోని అన్ని దేశాలు ఐక్యంగా ఉన్నాయన్నారు. ఉపేంద్రనాథ్ విగ్రహం ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. బోడో సామాజిక వర్గానికి మాత్రమే కాకుండా వారి భాష, సంస్కృతి, అభివృద్ధి కోసం పోరాడిన చిన్న తెగులకు ఈ విగ్రహం కీలకమైందన్నారు. బోడోఫా విగ్రహం బోడో సమాజంపై మాత్రమే కాకుండా అన్ని చిన్న తెగలపై కూడా గౌరవాన్ని పెంచుతుందన్నారు.

### బర్త్, డెత్ రికార్డులతో ఓటరు జాబితా అనుసంధానం!




ఓటర్ల జాబితాల ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడం, ఓటింగ్ ప్రక్రియను మరింత సౌకర్యంతంగా మార్చేందుకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం కీలక నిర్ణయం తీసుకున్నది. జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితా అనుసంధానించనున్నట్లు వెల్లడించింది. మరణాలకు సంబంధించిన డేటాను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి తీసుకోనున్నట్లు పేర్కొంది. దాంతో ఓటరు జాబితాను ఖచ్చితత్వంతో అప్‌డేట్ చేసేందుకు వీలుంటుందని చెప్పింది. నమోదైన మరణాలకు సంబంధించిన సమాచారం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు సకాలంలో అందే అవకాశం ఉందని.. చనిపోయిన వారి కుటుంబీకుల నుంచి విజ్ఞప్తి వచ్చేంతవరకు నిరీక్షించాల్సిన అవసరం లేకుండానే రిజిస్ట్రార్ జనరల్ నుంచి వచ్చిన సమాచారంతో వెంటనే బూత్ లెవల్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమాచారాన్ని ధ్రువీకరిస్తారని ఈసీ తెలిపింది. దాంతో చనిపోయిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి వేగంగా తొలగించేందుకు అవకాశం ఉంటుంది. ఎన్నికల నిబంధనలు-1960 ప్రకారం.. జనన, మరణాల నమోదు చట్టం-1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారం తెలుసుకునేందుకు వీలుందని చెప్పింది. అలాగే, ఓటర్ల సీనియర్, స్టార్ నంబర్ స్లిప్‌లో ప్రముఖంగా కనిపించేలా ఓటర్ స్లిప్‌ని సవరించింది. ఆయా నంబర్ల ఫాంట్‌ని పెంచనున్నట్లు పేర్కొంది. దాంతో ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలిగ్గా గుర్తించవచ్చని చెప్పింది. పోలింగ్ అధికారులు సైతం జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే అవకాశం ఉంటుందని చెప్పింది. అదే సమయంలో బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఈసీ ప్రకటించింది. ఎన్నికల సంబంధిత విధులను నిర్వహిస్తున్న సమయంలో, ఇంటింటికీ వెళ్లిన సమయంలో ప్రజలు బీఎల్‌ఓలను గుర్తించేందుకు ఐడీ కార్డులు ఉపయుక్తంగా ఉంటాయని చెప్పింది. అయితే, ఈ ఏడాది మార్చిలో జరిగిన ఈసీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి పాల్గొన్న సమావేశంలో ఎన్నికల కమిషన్ మూడు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలు వచ్చే బిహార్ ఎన్నికలకు ముందు అమలులోకి తీసుకువచ్చేందుకు ఈసీ ఏర్పాట్లు చేస్తున్నది.

### అట్టారి-వాఘా బోర్డర్ పూర్తిగా మూసివేత

**న్యూఢిల్లీ:** భారత్, పాకిస్థాన్ మధ్య ఉన్న అట్టారి-వాఘా బోర్డర్‌ను గురువారం పూర్తిగా మూసివేశారు. గడిచిన వారం రోజులు బోర్డర్ రూట్లో జనం రెండు దేశాలకు ప్రయాణించారు. షార్ట్ టర్మ్ వీసాలున్న పాకిస్తానీయులు దేశం విడిచి వెళ్లాలని పెహల్గామ్ ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో కేంద్ర సర్కారు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి అట్టారి-వాఘా బోర్డర్ క్రాసింగ్ పాయింట్‌ను పూర్తిగా క్లోజ్ చేశారు. గురువారం రోజున ఒక్కరు కూడా వాఘా బోర్డర్ దాటినట్లు ఆనవాళ్లు లేవు. బుధవారం రోజున 125 మంది పాకిస్థానీలు ఇండియా దాటి వెళ్లారు. దీంతో గత ఏడు రోజుల్లో దేశం విడిచి వెళ్లిన పాకిస్తానీయుల సంఖ్య 811కు చేరుకున్నది. పాకిస్థాన్ వీసాలు ఉన్న 15 మంది భారతీయ పౌరులు కూడా పాకిస్థాన్‌లోకి ప్రవేశించారు. దీంతో ఆ సంఖ్య 23కు చేరుకున్నది. ఏప్రిల్ 22వ తేదీన పెహల్గామ్‌లో దాడి జరిగిన తర్వాత పాకిస్తానీయులు దేశం విడిచి వెళ్లాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇండియాను వీడి వెళ్లే సార్క్ వీసాదారులకు ఏప్రిల్ 26, మెడికల్ వీసాదారులకు ఏప్రిల్ 29 వరకు డెడ్‌లైన్ విధించారు. మరో ఇతర 12 కేటగిరీల వీసాలు కలిగి ఉన్న ప్రజలకు డెడ్‌లైన్‌ను ఏప్రిల్ 27 వరకు పెట్టారు.



# వాళ్ల వలలో పడొద్దు

-మొదటిపేజీ తరువాయి

"తెలంగాణ ఆర్టీసీ ఇప్పుడిప్పుడే లాభాల బాటలో పయనిస్తోంది. ఇది మీ సంస్థ. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉంది. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది. రాష్ట్రంలో గత పదేళ్లు ఆర్థిక దోపిడీ జరిగింది. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి. ఏదైనా సమస్య ఉంటే సంబంధిత మంత్రితో చర్చించండి. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి.అణా పైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు. అంతా మీ కోసమే ఖర్చు చేస్తాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు. అందుకే ఒకసారి ఆలోచించండి. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది. సమ్మె పోటు రాష్ట్రానికి నష్టం చేస్తుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి. నమ్ముకున్న మీకు అండగా ఉంటా అని సీఎం రేవంత్ ఆర్టీసీ కార్మికులను ఉద్దేశించి అన్నారు. ఇంకా ఆయన మే డే ప్రసంగంలో ఏం చెప్పారంటే.. కార్మికుల చెమట చుక్కలే ప్రపంచ అభివృద్ధికి బాటలు వేస్తున్నాయి. ప్రపంచంలో ఎన్ని విప్లవాలు వచ్చినా కార్మికుల ఉద్యమం ప్రత్యేకం. తెలంగాణ సాధనలో సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్ కార్మికులు, అసంఘటిత కార్మికుల పాత్ర మరువలేనిది. తెలంగాణలో కార్మికులను ఆదుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ముందుకువెళుతున్నాం. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉందంటే మీ సహకారం ఎంతో ఉంది.

సింగరేణి లాభాలలోకార్మికులకు వాటా ఇచ్చి బోనస్ ఇచ్చిన ఘనత ప్రజా ప్రభుత్వానిది. గత పదేళ్ల నిర్లక్ష్యంతో విద్యుత్ వ్యవస్థ కుప్ప కూలే పరిస్థితి వచ్చింది. ఒక పద్ధతి ప్రకారం నష్టాలను నివారిస్తూ ముందుకు వెళుతున్నాం. ఆర్టీసీలో కారుణ్య నియామకాలు చేపట్టాం. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. కార్మికులకు మేలు చేయడమే మా ప్రభుత్వ విధానం. అసంఘటిత కార్మికుల కోసం గిగ్ వర్కర్స్ పాలసీని త్వరలో తీసుకురాబోతున్నాం. ఇది దేశానికి రోల్ మోడల్ గా నిలవబోతోంది గత పదేళ్లలో విధ్వంసం జరిగింది. గత ప్రభుత్వం కార్మికుల పట్ల వివక్ష చూపింది. ఆర్టీసీ కార్మికుల సమ్మెను అణచివేసి 50 మంది కార్మికులను పొట్టన పెట్టుకున్నారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది. ఇది మీ సంస్థ. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది.

ప్రభుత్వానికి ప్రతినెలా రూ.18 వేల కోట్ల ఆదాయం వస్తోంది. గత ప్రభుత్వం చేసిన అప్పులపై కిస్తీలకు రూ.6 వేల కోట్లు పోతోంది. ప్రతి నెలా ఉద్యోగుల జీతభత్యాలకే రూ.6 వేల కోట్లు పోతోంది. ప్రతి నెలా రూ.22 కోట్లు వేల కోట్లు వస్తే తప్ప.. ప్రభుత్వ కనీస అవసరాలు తీరవు. సర్పంచ్‌లకు బకాయిలు గత ప్రభుత్వం పెట్టిపోయిందే. ఎక్కడ దొరికితే అక్కడ అడ్డగోలుగా అప్పులు తెచ్చారు. ఆర్థికంగా ఇంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంటే.. కొత్త డిమాండ్లు చేస్తే ఎలా? ఏమైనా సమస్యలుంటే కూర్చొని పరిష్కరించుకుందాం. ఉట్టి తెగిపడాలని మాజీ సీఎం రోజూ శాపనార్థాలు పెడుతున్నారు. పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగిపడదని మాజీ సీఎం గుర్తుంచుకోవాలి. కపట నాటక సూత్రధారి మళ్లీ బయటకు వచ్చాడు.. నమ్మి మోసపోవద్దు" అని సీఎం చెప్పారు. గత పాలకులు 50 వేల కోట్లు కాంట్రాక్టర్లకు బిల్లులు పెండింగ్ పెట్టారు. 1 లక్షా 20 వేల కోట్లు ఇతర విభాగాల్లో పెండింగ్ పెట్టి వెళ్లారు. సర్పంచులకు బకాయిలు గత ప్రభుత్వం ఘనకార్యమే కదా. మేం అధికారం చేపట్టే నాటికి ప్రతీ సంస్థలో 8 లక్షల 29 వేల కోట్లు మా చేతికి అప్పు పెట్టి వెళ్లారు.

రాష్ట్రంలో గత పదేళ్లు ఆర్థిక దోపిడీ జరిగింది. లక్ష కోట్లు పెట్టి ఆయన కట్టిన కాళేశ్వరం మూడేళ్ళకే కూలింది. ఈ 15 నెలలు నేను, నా సహచర మంత్రులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నాం. కెసిఆర్ చేసిన గాయాన్ని ప్రజలు ఇంకా మరిచిపోలేదు. అసెంబ్లీకి మీరు పంపిన పిల్లలు ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేయలేదు.. కనీసం ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా అవకాశం ఇవ్వండి. కపటనాటక సూత్రధారి(కేసీఆర్‌ను ఉద్దేశించి..) మళ్లీ బయలుదేరిండు. ప్రజలు అప్రమత్తంగా ఉండండి. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు అని రేవంత్ ప్రసంగించారు.

నూతన రాష్ట్రంగా ఏర్పాటైన నాటికి మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రూ.8.15 లక్షల కోట్ల అప్పుల్లోకి ఎందుకు పోయింది? రాష్ట్రం అప్పులపాలయితే.. కేసీఆర్ కుటుంబానికి పత్రికలు, ఛానెళ్లు, ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి?కనీసం ధర్నా చౌక్‌లో నిరసన తెలిపే హక్కు లేకుండా దాన్ని మూసివేశారు. ప్రస్తుతం పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా మన కోర్సులు లేవు. వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచాలని నిర్ణయించాం. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం.

# తెలంగాణలో కులగణన తూతూమంత్రమే

- మొదటిపేజీ తరువాయి

ప్రతిపక్ష పార్టీలు.. రాజకీయ నాటకాలకు తెరలేపుతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి.. కుట్రలు, కుతంత్రాలు చేశారు.

ముస్లింలందరినీ.. బీసీల్లో చేర్చారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి.. ప్రజలను మతం పేరుతో విడగొడుతూ.. మతఘర్షణలు సృష్టించిన కాంగ్రెస్ పార్టీ.. కులాల పేరుతోనూ.. సమాజాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలపై, బీసీలపై కపటప్రేమను చూపించడం ఒక్కటే కాదు.. వీలు చిక్కినపుడల్లా విషం కక్కిన సందర్భాలు కూడా చరిత్రలో ఎన్నో ఉన్నాయి. ఎస్సీ అయిన రామ్‌నాథ్ కోవింద్ గారిని, ఎస్టీ అయిన ద్రౌపది ముర్ముగారిని రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించినపుడు.. వ్యతిరేకించి తమ పార్టీ అభ్యర్థులను బరిలో దింపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న మాదిగ రిజర్వేషన్ల సమస్యను పరిష్కరించేందుకు.. మోదీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పూర్తి వివరాలు అందజేసిన తర్వాత.. ఎస్సీ వర్గీకరణకు మార్గం సుగమమైంది. వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన.. ప్రధానమంత్రి నరేంద్రమోదీని కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. కాంగ్రెస్ పార్టీ మొదట్నుంచీ కూడా.. బీసీలపట్ల మొసలికన్నీరు కార్చుతోంది. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ఏనాడూ పనిచేయలేదు. 2018లో జాతీయ బీసీ కమిషన్ కు చట్టబద్ధత కల్పించిన ఘనత ఎన్డీయే ప్రభుత్వానికే దక్కుతుంది. 2019లో ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలకోసం 10% రిజర్వేషన్ ను అమల్లోకి తీసుకొచ్చింది. సమాజంలోని అన్ని వర్గాలకు సరైన న్యాయం జరగాలని.. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' నినాదంతో చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నాం. మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించి వారి సాధికారిత కోసం, వారికి ఆత్మగౌరవం కల్పించిన ఘనత మోదీ గారిది. ముస్లిం మహిళలపై 'ట్రిపుల్ తలాక్' వంటి అనాగరికమైన విధానాలను రద్దు చేసి..ముస్లిం మహిళలకు హక్కులు, అధికారాన్ని కల్పించిన ఘనత మోదీ ప్రభుత్వానిది. సమాజంలోని ఏ ఒక్క వర్గానికీ.. తమను పట్టించుకోవడం లేదు.. అనే భావన రానీయకుండా మేం పనిచేస్తున్నాం. 1881 నుంచి 1931 కులగణన జరిగింది. కానీ స్వాతంత్ర్యానంతరం కులగణన జరగకూడదని కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీని ప్రకారం 1951 నుంచి నేటివరకు ఏనాడూ కులగణన జరగలేదు. మొదటినుంచీ కాంగ్రెస్ పార్టీ కులగణనకు వ్యతిరేకంగానే ఉంది. నెహ్రూ, మౌలానా ఆజాద్ వంటి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కులగణన పట్ల బహిరంగంగానే విముఖత వ్యక్తం చేశారు. మండల్ కమిషన్ ఇచ్చిన నివేదికను రాజీవ్ గాంధీ వ్యతిరేకించారు. 6 సెప్టెంబర్, 1990 నాడు.. పార్లమెంటులో రాజీవ్ గాంధీ మాట్లాడుతూ.. దేశంలో బీసీలకంటే ముస్లింలు విద్యాపరంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనకబడి ఉన్నారని, వారికి చేయూత అందించాలని చెప్పారు. బీసీలను పక్కనపెట్టి ముస్లింల హక్కుల గురించి మాట్లాడారు. అంతే తప్ప బీసీలకు న్యాయం చేసే విషయంలో ఒక్క మాట కూడా సానుకూలంగా మాట్లాడలేదు. 2010లో నాటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు.. కులగణనపై మంత్రులతో సబ్ కమిటీ వేసి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అదే సమయంలో, 2010లో బీజేపీ పక్షనేత సుష్మాస్వరాజ్ గారు.. నాటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీ గారికి లేఖ రాస్తూ.. తమ పార్టీ కులగణనకు అనుకూలంగా ఉన్నామని లేఖ రాశారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఈ అంశాన్ని పక్కనపెట్టి.. 2011లో జనగణన చేసింది. బీజేపీ మొదట్నుంచీ కులగణనకు సంపూర్ణమైన మద్దతును తెలియజేస్తోంది. కానీ ఇది రాజకీయ అస్త్రంగా కాకుండా.. సామాజికంగా అన్ని వర్గాల అభ్యున్నతికి ఉపయోగపడేలా ఉండాలనేది బీజేపీ ఆలోచన.

దేశంలో కులగణన జరిగితే.. సామాజిక, ఆర్థిక పరమైన లబ్ధి పేదలకు అందించడంలో ఈ డేటా ఉపయోగపడుతుంది.

సంక్షేమపథకాలు, రిజర్వేషన్లను సమర్థవంతంగా అమలు చేసేందుకు జనగణన డేటా ఉపయుక్తం అవుతుంది.

ఇది మా ప్రభుత్వ స్పష్టమైన వైఖరిని ప్రస్ఫుటం చేసింది.

కానీ, 2011లో జనగణనతో పాటుగా కులగణన చేయడాన్ని నాటి హెూంమంత్రి చిదంబరం.. వ్యతిరేకించారు.

బీజేపీ తరపున.. చాలా సందర్భాల్లో అమిత్ షా గారు మాట్లాడుతూ.. జనగణన చేపట్టినపుడు కులగణన చేస్తామని చెప్పారు. గతంలో సుష్మాస్వరాజ్ గారు ఇచ్చిన లేఖ ఆధారంగా.. మా పాలసీ మేరకు.. ఇవాళ మేం జనగణనలో భాగంగా కులగణన చేయాలని నిర్ణయం తీసుకున్నాం. ఇవాళ, కాంగ్రెస్ అండ్ %జూఙ్ ౕ౦% కంపెనీలు.. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రయత్నిస్తున్నాయి. మోదీ సర్కారు తీసుకున్న ఈ సానుకూల నిర్ణయం.. తమ ఘనత అన్నట్లు రాహుల్ గాంధీ చెప్పుకోవడం సిగ్గుచేటు. రాహుల్ గాంధీకో, కాంగ్రెస్ పార్టీకో భయపడి బీజేపీ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదు. ఎద్దులబండి కింద కుక్క.. మొత్తం బండిని తానే మోస్తున్నానని అనుకుంటుంది. అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా.. తాము చెప్పినట్లే ప్రభుత్వాన్ని నడిపిస్తామని చెప్పుకుంటోంది.ఇది హాస్యాస్పదం. 2010లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఏ కమిట్‌మెంట్ తో అయితే.. నిర్ణయం తీసుకున్నామో.. దానికి కట్టుబడి ముందుకెళ్తున్నాం. దేశానికి, సమాజానికి ఏ నిర్ణయం వల్ల మేలు జరుగుతుందో ఆలోచించి.. నిర్ణయం తీసుకుంటాం. ఆ నిర్ణయాలు తీసుకునే సత్తా బీజేపీకి, ఎన్డీయేకు, మోదీ గారి నాయకత్వానికి ఉంది. ఆర్టికల్ 370 రద్దు, రామజన్మభూమి, ట్రిపుల్ తలాక్, %+ూ% వంటి ఏ నిర్ణయాన్నయినా.. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే నిర్ణయాలు తీసుకుంటాం. మేం చేపట్టబోయే కులగణనలో.. ఎట్టిపరిస్థితుల్లోనూ ముస్లింలను బీసీల్లో చేర్చబోం. మత ప్రాతిపదికన ఎవరినీ బీసీల్లో చేర్చే ప్రసక్తే లేదు. రాజ్యాంగ విరుద్ధమన్న న్యాయస్థానాల తీర్పుకు విరుద్ధంగా బీసీ ముస్లింలు అనే ఆలోచనతో కాంగ్రెస్ ముందుకెళ్లింది. దీన్ని మేం ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించం. కాంగ్రెస్ పార్టీ ఎక్కడ ఏం చేసినా, ఏ నిర్ణయం తీసుకున్నా.. షార్ట్ టర్మ్ లక్ష్యాలతో, ఓటుబ్యాంకు రాజకీయాలు, అధికార దాహంతో తీసుకున్న నిర్ణయాలే తప్ప.. దేశం హితం కోసం, దేశ ప్రజల అభ్యున్నతి గురించి ఆలోచించలేదు. తెలంగాణ, కర్ణాటకల్లో రాష్ట్రాల్లో చేపట్టిన కులగణన కూడా హడావుడిగా.. ఏదో సాధించామని చెప్పుకునే ప్రయత్నం చేశారు తప్ప.. ఇందులో చిత్తశుద్ధి లేదు. ఇది కులగణన కాదు. ఇది కులాలకు సంబంధించిన సర్వే. కులగణన చేయాలంటే.. విధానపరమైన నిర్ణయాలు చాలా తీసుకోవాల్సి ఉంటుంది. 50% జనాభాను కూడా చేరుకోకుండా మొత్తం సర్వే పూర్తి చేశామని చెప్పడం హాస్యాస్పదం. శాస్త్రీయమైన పద్ధతిలో ఈ సర్వే జరగలేదు. బీసీల్లోని అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే.. నిష్పాక్షికమైన, సైంటిఫిక్ పద్ధతిలో కులగణన జరగాలనేదే మోదీ సర్కారు ఆలోచన. దీనికోసమే.. జనగణన వరకు వేచి చూశాం. జనగణన చేస్తున్నప్పుడే.. కులగణన సాధ్యమవుతుంది. ఈసారి నిర్మాణాత్మకంగా జనగణన చేపట్టడం అందులో భాగంగా కులగణన జరపాలనేదే మా ప్రభుత్వ స్పష్టమైన విధానం. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మోదీ గారు పదేళ్లలో కులగణన ఎందుకు చేయలేదు? అని ప్రశ్నించారు. 2010లో రేవంత్ ఏ పార్టీలో ఉన్నారో తెలియదు. అప్పుడే మేం కులగణనకు ఆమోదం తెలిపాము. ప్రతి పదేళ్లకోసారి, దశాబ్దపు మొదటి సంవత్సరంలో కులగణన జరుగుతుంది బీజేపీ అధికారంలోకి వచ్చాక తొలిసారి జనగణన జరుగుతున్నప్పుడు.. కులగణన కూడా జరుగుతుంది. ఎందుకు కాంగ్రెస్ పార్టీ కులగణన చేపట్టలేదో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి. నెహ్రూ, ఇందిర, రాజీవ్ గాంధీలు కులగణను వ్యతిరేకించారు. తూతూ మంత్రంగా.. తంతు లాగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం అనుకోవడం లేదు. వాస్తవాలకు అనుకూలంగా, శాస్త్రీయమైన పద్ధతిలో కులగణన ఉంటుంది. ఒకసారి పబ్లిష్ చేసి.. లోపాలుంటే.. మరో రెండ్రోజులు సమయం ఇచ్చి.. మీ ఇష్టం వచ్చినట్లు సర్వే చేశారు తప్ప.. ఇందులో శాస్త్రీయత లేదు.

ఈ విషయం రాహుల్ గాంధీకి అర్థం కాలేదు.

తెలంగాణలో ఉన్న రాంగ్ రోల్ మోడల్ మాకు అవసరం లేదు. మారుమూల ప్రాంతాలకు కూడా వెళ్లి.. సమగ్రంగా జనగణ చేస్తాం. కులగణన చేపట్టేందుకు 'సెన్సెస్ యాక్ట్ 1948'లో సవరణ తీసుకొచ్చి.. ఇందులో 'కులం' అనే పదాన్ని ఓ ప్యారామీటర్ గా చేర్చాలి. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో.. దీనికి సంబంధించిన సవరణ తీసుకొచ్చాకే.. జనగణనపై ముందుకెళ్తాం. కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ అబద్ధాలు మాట్లాడుతున్నారు. తెలుగు ప్రజలు, దేశ ప్రజలు ఈ రెండు పార్టీలను నమ్మడం లేదు. కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ ఏనాడూ బీసీలకు సంబంధించిన అంశాల్లో.. రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధితో పనిచేయలేదు. 42% బీసీ జనాభా ఉన్నప్పటికీ.. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను ఎందుకు ఇవ్వలేదు. కులగణను ఏనాడూ బీజేపీ వ్యతిరేకించలేదు. మూడు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఓడిపోవడం ఖాయం. 2026లో జనగణన మొదలయ్యే అవకాశం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పుకు కట్టుబడే కులగణన ఉంటుంది. రేవంత్ సర్కారు చేసిన సర్వే.. బీసీ వ్యతిరేక సర్వే. బీసీ ముస్లింలని జోడించి చేసిన సర్వేను మేం వ్యతిరేకిస్తున్నాం. హైదరాబాద్ లో 150 కార్పొరేషన్ సీట్లలో.. బీసీలకు రిజర్వ్ చేసిన 50 సీట్లలో.. 30 సీట్లు ముస్లింలే గెలిచారు

## భారత్‌కు బిగ్ రిలీఫ్

**న్యూఢిల్లీ :** అమెరికా భారత్‌పై విధించిన 26శాతం సుంకాలు తగ్గనున్నాయా..? గుడ్ న్యూస్ రానుందా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇందుకు సంబంధించి రెండు దేశాల మధ్య త్వరలోనే డీల్ కూడా కుదిరే అవకాశాలు ఉన్నాయి. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఇదే హింట్ ఇచ్చారు. భారత్‌తో త్వరలోనే వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. వందరోజుల పాలన పూర్తైన సందర్భంగా వైట్ హౌస్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఒప్పందాన్ని ప్రస్తావించారు ట్రంప్. భారత్‌తో టారిఫ్ చర్చలు జరుగుతున్నాయని.. ఇటీవల ప్రధాని మోదీ అమెరికాకు వచ్చిన సమయంలో సుంకాలపై ఒక ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించామని తెలిపారు. త్వరలోనే అది కార్యరూపం దాలుస్తుందని భావిస్తున్నా అంటూ ట్రంప్ పేర్కొన్నారు.భారత్‌తో డీల్‌పై అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ మాట్లాడుతూ.. రెండు దేశాల మధ్య టారిఫ్ చర్చల్లో పురోగతి కనిపిస్తోందన్నారు. దీనిపై త్వరలో ఢిల్లీ ఒక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలిపారు. ఇండియా లాంటి సానుకూలమైన దేశాలతో చర్చలు జరపడం సులభమన్నారు. అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. తమ దగ్గర ఒక వాణిజ్య ఒప్పందం ఉందని, కానీ దానికి ఆ దేశ ప్రధాని, పార్లమెంటు ఆమోదం తెలపాలన్నారు. అయితే, అది భారత్‌తోనే అయి ఉండొచ్చని తెలుస్తోంది.ఇటీవల ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్‌ల మోత మోగించారు. అనంతరం 90 రోజుల పాటు ఈ సుంకాల అమలుకు అమెరికా విరామం ప్రకటించింది. ట్రంప్ విధించిన సుంకాలపై .. చాలా దేశాలు ప్రతీకార చర్యలకు సైతం దిగాయి. అయితే, భారత్ మాత్రం భిన్నంగా ఆలోచించి.. ప్రతి సుంకాలకు బదులుగా అగ్రరాజ్యంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై దృష్టి సారించి.. సఫలీకృతమైంది. ఇటీవల ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి అడుగులు పడ్డాయి. ఇరు దేశాల ప్రయోజనాలు.. పరిస్థితులకు అనుగుణంగా ఒప్పందం చేసుకునేలా దేశాధినేతలు అంగీకారం తెలిపారు.

## కులగణనలో దేశానికే ఆదర్శం..



**హైదరాబాద్:** జన గణనలో కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కులగణన కోరుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. ఈ విషయంలో మొదటిగా ఆయనకు అభినందనలు చెప్పాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "కులగణనపై నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఈ విషయంలో దేశానికి మార్గదర్శకంగా నిలిచాం. దేశంలో అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయి. దీనిపై ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టాం. కులగణన విషయంలో కేంద్రమంత్రుల కమిటీ ఏర్పాటు చేయాలి. అందులో కేంద్రమంత్రులు, సీనియర్ అధికారులను నియమించాలి. తెలంగాణలో బీసీలుగా ఉన్న బోయలు.. కర్ణాటకలో మరో వర్గంలో ఉన్నారు. రాష్ట్రంలో 8వేల పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా మేం వివరాలు సేకరించాం. కులగణన విషయంలో తెలంగాణ అనుభవం కేంద్రానికి ఉపయోగపడుతుంది. ఎన్యుమరేటర్ నుంచి సీఎస్ వరకు పలుమార్లు సమీక్ష నిర్వహించాం. అనేక సలహాలు, సూచనలు వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్ ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాం. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కులగణన చేపట్టాం. తెలంగాణ మోడల్ తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలకు నిపుణుల కమిటీని పంపాలి. ప్రతి రాష్ట్రంతో మాట్లాడి ఆయా ప్రభుత్వాల సూచనలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలి" అని కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ సూచించారు.

## తెలుగులో జవాబులు..

## మార్కుల కేటాయింపుపై స్పష్టత ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

జస్టిస్ నామవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా తమిళంలోనే మాట్లాడతారని, ఇక్కడమాత్రం ఆంగ్లంలో మాట్లాడిన వారికే ఎక్కువ మర్యాద ఇస్తారని అన్నారు. "ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్-1 పరీక్ష రాసిన వారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ప్రధాన ఆరోపణ. దీనికి కారణమేమిటో స్పష్టత ఇవ్వాలి. మెయిన్స్ మూల్యాంకనంలో అనుసరించే ప్రాతిపదిక, మార్కుల కేటాయింపు విధానంపై వివరణ ఇవ్వాలి" అని టీజీపీఎస్సీని ఆదేశించారు.

## కర్రెగుట్టలపై సాయుధ బలగాలు..

-మొదటిపేజీ తరువాయి

రోజులుగా సాయుధ బలగాలు కూంబింగ్ కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే.

కర్రెగుట్టలలో 20వేల మంది సాయుధ బలగాలు అన్ని వైపుల నుంచి భారీగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో కర్రెగుట్టలో పై భాగంలో బేస్ క్యాంపు ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారు. ఈ క్యాంప్‌లో 10 వేల మంది సిబ్బంది భాగం అవుతారని సమాచారం. ఇప్పటికే ఈ క్యాంపు సమీపంలో భారీ సెల్ టవర్స్ నెలకొల్పారు. అలాగే.. బేస్ క్యాంపు వద్దకు డాగ్ స్క్వాడ్, మైన్ ప్రూఫ్ చేరుకోగా.. భారీగా ఆయుధాలను తరలించారు. కర్రెగుట్టలోని దోబి కొండ నీలం సారాయి కొండలను పూర్తిగా సీఆర్‌పీఎఫ్ బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అయితే ఈ పది రోజుల్లో మావోయిస్టుల జాడ లభ్యం కాకపోవడం గమనార్హం. ఒకవైపు కర్రెగుట్టని మావోయిస్టులు ఖాళీ చేసి సేఫ్ జోన్‌లోకి వెళ్లిపోయి ఉంటారని ఏజెన్సీలో ప్రచారం భారీ ఎత్తున జరుగుతోంది. మరోవైపు భద్రతా బలగాలు మాత్రం మావోయిస్టులు వదిలేసిన బంకర్లు, షెల్టర్ జోన్లను బలగాలు గుర్తించాయి. దీంతో భూగర్భంలో రహస్య స్థావరాలలో దాక్కుని ఉంటారని భావిస్తున్నాయి. అందుకు నిటారుగా ఉన్న కర్రెగుట్టలే కారణమని చెబుతున్నాయి. ఈ క్రమంలో.. మావోయిస్టులు స్థావరాల నుండి బయటకి వచ్చే వరకు వేచి చూడాలని భావిస్తున్నాయి.

## సమ్మర్ వెకేషన్‌లో స్టార్ హీరోలు

**హైదరాబాద్ :** టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు.. ప్రస్తుతం దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళితో సినిమా చేస్తున్నారు. గ్లోబల్ రేంజ్‌లో భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ మూవీ షూటింగ్ కొన్ని రోజులుగా జోరుగా సాగుతోంది. అయితే, సమ్మర్ వచ్చేయడంతో బ్రేక్ తీసుకునేందుకు మహేశ్ డిసైడ్ అయ్యారు. పెద్ది షూటింగ్ నుంచి మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ కూడా విరామం తీసుకున్నారట. ఎస్ఎస్ఎంబీ29 షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోనే సాగుతోంది. మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా మధ్య పాటను రాజమౌళి చిత్రీకరిస్తున్నారని షూటింగ్ అప్‌డేట్ బయటికి వచ్చింది. అయితే, ఈ షెడ్యూల్ నేటితోనే ఫినిష్ కానుందని సమాచారం. దీంతో నెలరోజుల పాటు బ్రేక్ తీసుకోనున్నారట మహేశ్ బాబు.నెల రోజుల సమ్మర్ బ్రేక్‌లో ఫ్యామిలీతో కలిసి మహేశ్ వెకేషన్‌కు వెళ్లే ఛాన్స్ ఉంది. విరామం తర్వాత మళ్లీ షూటింగ్‌లో పాల్గొంటారు. ఈ చిత్రంలో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా ఓ కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ గురించి ఇటీవలే ఓ క్రేజీ రూమర్ వచ్చింది. డ్రాగన్ల బ్యాక్‌డ్రాప్‌లో ఓ ఫైట్ సీన్‌ను డైరక్టర్ రాజమౌళి ప్లాన్ చేస్తున్నారనే ఊహాగానాలు వినిపించాయి.సుమారు రూ.1000కోట్ల భారీ బడ్జెట్‌తో ఎస్ఎస్ఎంబీ29 చిత్రం రూపొందనుందనే అంచనాలు ఉన్నాయి. ఆర్ఆర్ఆర్ చిత్రంతో గ్లోబల్ రేంజ్‌లో రాజమౌళి పాపులర్ అయ్యారు. దీంతో ఇంటర్నేషనల్ టార్గెట్‌గా ఈ అడ్వెంచర్ యాక్షన్ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి మైథలాజికల్ టచ్ కూడా ఉంటుందనే రూమర్ ఉంది. ఇటీవలే హిట్ 3 ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు హాజరైన రాజమౌళిని ఎస్ఎస్ఎంబీ29 అప్‌డేట్ కోసం సుమ అడిగితే.. ఆయన ఏమీ చెప్పలేదు.పెద్ది సినిమా షూటింగ్‌లో కొన్ని వారాలుగా ఫుల్ బిజీగా ఉన్నారు రామ్‌చరణ్. ఈ చిత్రానికి ఉప్పెన ఫేమ్ డైరెక్టర్ బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే వచ్చిన పెద్ది గ్లింప్స్ మోతమోగించింది. ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో కొన్ని రోజులుగా సాగుతోంది. అయితే, షూటింగ్ నుంచి చరణ్ ప్రస్తుతం బ్రేక్ తీసుకున్నారని తెలుస్తోంది.షూటింగ్ నుంచి రామ్‌చరణ్ మూడు వారాల విరామం తీసుకోనున్నారు. ఫ్యామిలీతో కలిసి లండన్ వెకేషన్‌కు వెళ్లనున్నారు. లండన్‌లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో రామ్‌చరణ్ మైనపు విగ్రహ ఆవిష్కరణ మే 9న జరగనుంది. ఈ కార్యక్రమానికి చరణ్ హాజరుకానున్నారు. అలాగే, లండన్‌లోనే వెకేషన్ ఎంజాయ్ చేయనున్నారు.పెద్ది చిత్రంలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, దివ్యేందు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమా బ్యానర్లు ప్రొడ్యూజ్ చేస్తున్నాయి. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది 2026 మార్చి 27న ఈ సినిమాను రిలీజ్ చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమా రామ్‌చరణ్ రస్టిక్ మాస్ లుక్‌లో ఉన్నారు. ఈ మూవీ నుంచి వచ్చిన గ్లింప్స్ అదిరిపోయే రెస్పాన్స్ దక్కించుకుంది. చిత్రంపై హైప్‌ను మరింత పెంచేసింది.

# పోరాటాలతోనే కార్మికుల సమస్యల పరిష్కారం






ఏఐటీయూసీ కార్యదర్శి మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

**రాజేంద్రనగర్,మే01(సూర్యరేఖ)**పోరాటాలతోనే కార్మికుల సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు.ఈ నెల 20వ తేదిన జరగబోయే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక నాయకులు పిలుపునిచ్చారు.గురువారం మేడేను పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో 139వ మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా మైలార్ దేవుపల్లి చౌరస్తాలో రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి జెండా ఆవిష్కరించారు.మున్సిపల్ కార్యాలయం దగ్గర శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ చందు జెండా ఆవిష్కరణ చేశారు.రాజేంద్రనగర్ చౌరస్తాలో ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి టి ఆనంద్ జండా ఆవిష్కరించారు.బుద్వేల్ పార్టీ కార్యాలయం దగ్గర రాష్ట్ర నాయకులు కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు జెండా ఆవిష్కరించారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. చింతల్ మెట్ లేబర్ అడ్డా దగ్గర రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి జెండా ఆవిష్కరించారు.మేడే స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలని జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకులు ఎండి ఖాజా,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎంఏ రియాజ్,ఆఫీస్ సెక్రటరీ సత్యం,శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్ ప్రకాష్ జాషువ శంకర్,సురేష్ రాజు మహేందర్ సంగీత జేగన్ పెంటయ్య సంతోష లక్ష్మిశ్యామలమ్మ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తపాలా వ్యవస్థ సేవలు కీలకం





రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్

**నార్సింగి,మే01(సూర్యరేఖ)** పోస్టాఫీసు,భారతీయ తపాలా వ్యవస్థలో అతి ముఖ్యమైన విభాగమని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.గురువారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవులలో ఓల్డ్ గ్రామపంచాయతి కార్యాలయం వద్ద నూతన పోస్ట్ ఆఫీస్ ను ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...టెక్నాలజీ విస్తరణకు మునుపు పోస్టాఫీసు సేవలే ఎంతో కీలకంగా ఉండేవని గుర్తు చేశారు.ఇది ప్రజలు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకొనుటకు అవసరమైన తపాల స్టాంపులు పార్శిల్సు పంపేందుకు వీలు కల్పిస్తుందని వెల్లడించారు. పోస్టాఫీసులలో ప్రజలకు అందుబాటులో ఉంటాయని,వీటి ప్రజలకు అవసరమైన కొన్ని రకాల పనులు జరుగుతాయన్నారు. వివిధ రకాల పథకాలలో పెట్టుబడులు పెట్టవచ్చని వెల్లడించారు ప్రజలకు సంబంధించిన కొన్ని సర్వీసులు వీటి ద్వారానే జరుగుతాయని వివరించారు.వాటిలో లేఖలు ఉత్తరాలు గమ్య స్థానానికి చేర్చి అందజేశారు.ఆర్థిక లావాదేవీలు, డబ్బు పంపే సేవలు, జీవిత బీమా మొదలైన సేవలు,కాలనుగుణంగా



కొన్ని కొత్త తరహా సేవలు అందిస్తాయన్నారు. అనంతరం వృద్దులకు వితంతు వులకు, సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కులగణన చారిత్రాత్మక నిర్ణయం..

జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టడం హర్షణీయం..

బీజేపీ నాయకులు వై.శ్రీధర్




**రాజేంద్రనగర్,మే01(సూర్యరేఖ)** జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షించదగ్గ విషయమని బీజేపీ నాయకులు వై.శ్రీధర్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం కులగణన నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాజేంద్రనగర్ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు మల్లేష్ చారి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వై.శ్రీధర్ మాట్లాడుతూ. కేంద్రంలో మోడీ ప్రభుత్వం జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించడం సంతోషకరమైన విషయమన్నారు.కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ప్రయోజనాలు కలగబోతున్నాయని వారు అభిప్రాయపడ్డారు.ఏ కులానికి నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరుగుతుందని అన్నారు.మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ విజయమంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ కులగణనకు వ్యతిరేకి అని,ఆ పార్టీ ఏనాడూ దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే తప్పుల తడక అని ఆరోపించారు.కేంద్రం తీసుకున్న కులగణన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు వై.శ్రీధర్ చెప్పారు. దేశంలో 94 ఏళ్ల తర్వాత మోదీ ఈ ప్రక్రియను తిరిగి ప్రారంభించడం పారదర్శక పాలనకు నిదర్శనమని లక్ష్మణ్ కొనియాడారు.దేశాన్ని 48 ఏళ్లపాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు బీసీల జనగణన చేపట్టలేదని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్,సత్యనారాయణ ముదిరాజ్,హరి కిషన్ జి,వాసు,డివిజన్ అధ్యక్షులు బాబురావు,విజయ్ కుమార్,బండారి బాలకృష్ణ,సందీప్ ముదిరాజ్,రాజు పైల్వాన్,సోల్కర్ రెడ్డి,పి.సురేందర్,యాదగిరి,కోరని క్రాంతి,రాకేష్ గౌడ్,ఎల్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులు

అభినందించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం



**టేక్మాల్,మే01(సూర్యరేఖ)** :పదవ తరగతి పరీక్ష ఫలితాలలో టేక్మాల్ మండలం ఎలకుర్తి పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలలో సత్తా చాటారు.ఎలకుర్తి పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించింది.అదేవిధంగా 566/600 మార్కులతో ఎలకుర్తి పాఠశాల విద్యార్థిని గుగ్లోత్ జాహ్నవి మండల సెకండ్ టాపర్గా నిలిచింది.పదవ తరగతి విద్యార్థులు మొత్తం 47 మంది విద్యార్థులకు గాను 15 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులను సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు.ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలంలో రెండో స్థానం సాధించిన జాహ్నవిని పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రమేష్,షాంసన్ రెడ్డి,గోపాల్ రెడ్డి,నరేష్,సిద్దు,శ్రీవిద్య,అరుణ అభినందనలు తెలిపి విద్యార్థులకు స్వీట్లు తినిపించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ..ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధించడం దీని వెనుక ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ,చక్కటి బోధనతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.ఈ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో పాటు పలువురు ప్రశంసించారు.

## జలమండలి ఆధ్వర్యంలో చలివేంద్రాల ఏర్పాటు..



**రాజేంద్రనగర్,మే01(సూర్యరేఖ)**వేసవి దృష్ట్యా. పాదచారులు ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు జలమండలి సిద్ధమైంది.ఇందులో భాగంగా చలివేంద్రాలను ఏర్పాటు చేసింది. బసవతారకం కాన్సర్ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డైరెక్టర్ ఆపరేషన్స్-1 అమరేందర్ రెడ్డి గురువారం లాంఛనంగా ప్రారంభించారు.వేసవి తాపం వల్ల ఏర్పడే ప్రజల దాహార్తిని తీర్చేందుకు జలమండలి సిద్ధమైంది.వివిధ అవసరాల కోసం బయటకి వచ్చే సామాన్య ప్రజలు, ప్రయాణికులు పాదచారుల దాహార్తిని తీర్చేందుకు నగరంలో ప్రధాన ఆసుపత్రులు బస్టాండ్లు,రైల్వే స్టేషన్లు,రైతు బజార్లు,మార్కెట్లు,ప్రధాన కూడళ్లు.. తదితర ప్రాంతాల్లో తాగునీరు సరఫరా చేయనుంది. ఇందు కోసం ఆయా ప్రాంతాల్లో చలివేంద్ర కేంద్రాల్ని ఏర్పాటు చేస్తోంది.జీహెచ్ఎంసీ పరిధిలో 42 కేంద్రాల్ని ఏర్పాటు చేస్తోంది.వీటిలో ఇప్పటికే కొన్ని కేంద్రాలు ప్రారంభమై అందుబాటులోకి వచ్చాయి. ఈ కార్యక్రమంలో సీజీఎం ప్రభు,జీఎంలు హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జలమండలికి ఉత్తమ యాజమాన్య అవార్డు..



**రాజేంద్రనగర్,మే01 (సూర్యరేఖ)** జలమండలికి అవార్డుల పరంపర కొనసాగుతోంది. ఇప్పటికే వరల్డ్ వాటర్ అవార్డు,ఉత్తమ ఎస్టీపీ లాంటి వాటిని గెలుచుకోగా తాజాగా మరొక అవార్డును తన ఖాతాలో వేసుకుంది.తమ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తీసుకుంటున్న చర్యలు,మంచి పారిశ్రామిక సంబంధాలకు గానూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ యాజమాన్య పురస్కారాన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రకటించింది.ఈ అవార్డును జలమండలి ఎండీ అశోక్ రెడ్డి,రవీంద్ర భారతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా గురువారం అందుకున్నారు. ప్రభుత్వ విభాగాల్లో జలమండలికి మాత్రమే ఈ అవార్డు దక్కడం విశేషం.

**కార్మికుల భద్రతకు పెద్దపీట :**

బోర్డు పరిధిలో పనిచేసే కార్మికుల భద్రతకు జలమండలి పెద్దపీట వేస్తోంది.పని ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా చూస్తోంది. విధులు నిర్వర్తించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు అన్ని డివిజన్లలో భద్రతా వారోత్సవాలు ఏటా నిర్వహిస్తోంది.పారిశుద్ధ్య పనుల్లో ఎస్వోపీ (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) గైడ్ లైన్స్ అమలుపై,భద్రతా పరికరాల పనితీరు,వాటిని ఉపయోగించే విధానం, మురుగు నీటి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు విధి నిర్వహణలో ఏదైనా ప్రమాదం సంభవించినపుడు చేసే ప్రథమ చికిత్స వంటి అంశాలపై కార్మికులు,సిబ్బందికి అవగాహన కల్పిస్తారు.అంతేకాకుండా కార్మికుల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డులను సైతం జారీ చేసి ఆర్నెళ్లకోసారి ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తుంది. ఈ అవార్డు ప్రదాన కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్,ఉన్నతాధికారులు,ఉగ్యోగులు పాల్గొన్నారు.

# మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్న కూలీ సంఘం నాయకులు





**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మే 01(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో గురువారం తెలంగాణ హమాలి సంఘం యూనియన్ నాయకులు మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.బస్టాండ్ తెలంగాణ తల్లి విగ్రహం నుండి అంగడి బజార్ వరకు ర్యాలీ నిర్వహించి మేడే కార్యక్రమం ఘనతను వారు వివరించారు.హమాలి కూలీలపై జరుగుతున్న అణచివేత వివిధ పరిష్కారాల గురించి చికాగోలో 19వ శతాబ్దంలో మొదలైన ఈ పోరాటం నిరుపేద కూలి,హమాలీల గుండెల్లో శాశ్వతంగా ఉండిపోతుందన్నారు. హమాలి పనిచేసే చోట 90% మార్పు వచ్చినప్పటికీ ఇంకా కొన్ని చోట్లలో ఎక్కువ గంటలు పని చేయించుకుని,తక్కువ వేతనం ఇవ్వడం వారికి సరైన సమయంలో కూలి చెల్లించక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.త్వరలో వాటిపై కూడా పోరాటం మొదలు పెడతామని వారు చెప్పుకొచ్చారు.

# ఇటుక బట్టీలకు ఆక్రమంగా మట్టి తరలింపు అడ్డుకున్న గ్రామస్తులు




**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మే 01(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేట వద్ద పెద్దగా ఏర్పాటు చేసిన హనుమాన్ విగ్రహం సమీపంలో గుట్ట బోరు కింద దాదాపుగా 10 ,12 అక్రమ ఇటుక బట్టీలు నడుస్తున్నట్లు సమాచారం. ఎలాంటి అనుమతులు లేకపోయినా ఇటుక బట్టి యజమానులు తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. బీహార్,ఒరిస్సా నుండి కూలీలను తెప్పించి వారికి సరైన వసతులు కల్పించకుండానే అధికంగా పని చేయించుకుంటూ తక్కువ కూలీలు చెల్లిస్తున్నట్లు తెలుస్తుంది.ఈటికబట్టిలలో కుటుంబ సభ్యులతో వచ్చిన పిల్లలు సైతం కార్మికులుగా మారుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు వీటిపై దృష్టి సారించి అక్రమ ఇటుక బట్టీలను సీజ్ చేసి ఇటుక బట్టీలను నడిపిస్తున్నటువంటి యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఈ విషయమై హాజీపూర్ తహసిల్దార్ని వివరణ కోరగా అనారోగ్య కారణంతో సెలవుపై వెళ్లినట్లు తెలిపారు. ఇటుకబట్టిలకు అక్రమ బంక మట్టి,అక్రమ మొరం రాతి 11 గంటల నుండి తెల్లవారు జామున మూడు గంటల మధ్యలో టిప్పర్లతో ఇటుక బట్టి యజమానులు మట్టి,బంక మట్టిని తరలించుకుంటూ తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరుగా కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం ఘట్పూర్ గ్రామంలో చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతుండగా గ్రామస్తులు అడ్డు కున్నారు.ఈ విషయమే చాలాసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన అధికారులు స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రాత్రి వేళలో మిట్ట మధ్యాహ్నం ఇటుక బట్టీలకు వెళ్లేటటువంటి మట్టి టిప్పర్లను అదుపులోకి తీసుకొని అక్రమ ఇటుక బట్టి యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# బెల్లంపల్లి టిఎన్టియుసి కార్యాలయంలో మేడే జెండా ఎగురవేసిన టి.మనీరామ్ సింగ్



**బెల్లంపల్లి,మే 01(సూర్యరేఖ)**తెలుగుదేశం పార్టీ దాని అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి కార్యాలయం ముందు 139వ అంతర్జాతీయ మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ టిఎన్టియు సి ప్రధాన కార్యదర్శి టి.మణిరామ్ సింగ్ మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకుందామని,44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మారుస్తూ కార్మికులను కట్టు బానిసలు లాగా చేసే కుట్రకు కూనుకున్నదని తెలిపారు.ఎనిమిది గంటల పనికి బదులుగా 12 గంటలు పని చేసే విధానాన్ని తీసుకోవచ్చు కార్పొరేట్ బహుళ జాతి సంస్థలకు అనుగుణంగా కొమ్ముకాస్తున్నదని తెలిపారు.అలాగే రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి రైతులను మోసం చేసిందన్నారు.శ్రమజీవుల మధ్య ఐక్యతపై దాడి చేస్తుందన్నారు.కార్మిక వర్గం ఇటువంటి విభజన విధానాలను తిప్పికొట్టాలని,కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటాలు చేయవలసిందిగా తెలిపారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల రద్దు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ నిత్యవసర వస్తువులు,పెట్రోలు డీజిల్ ధరలను పెంపు వంటి ప్రజాకార్ మిక వ్యతిరేక విధానాలపై ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణ ఔట్సోర్సింగ్ స్కీం రంగాల కార్మికుల వేతనాలపై జీవోలను గెజిట్ చేసి రెగ్యులరైజ్ చేయాలని తెలిపారు.కార్మిక వర్గం ఐక్యతను విస్తృతంగా చేసి బలమైన కార్మిక ఐక్య పోరాటాలు నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉందని. కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. అలాగే సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,హైపవర్ వేతనాలను కోల్ ఇండియాలో మాదిరిగా సింగరేణిలో కూడా హైపవర్ వేతనాలను చెల్లించాలని తెలిపారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వారికి ఇవ్వకుండా ప్రభుత్వమే కొనసాగించాలని,సింగరేణి బొగ్గు బ్లాక్ లను ప్రైవేటు వారికి ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం నేరుగా సింగరేణి సంస్థకే ఇవ్వాలని కొత్త బొగ్గు బ్లాకులను తెరిచి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.ఈనెల మే 20వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను సంఘటిత అసంఘటిత కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని,కార్మిక వర్గానికి టిఎన్టియుసి పిలుపునిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ నాయకులు టి.మణిరామ్ సింగ్,ఉపాధ్యక్షులు గద్దెల నారాయణ, బొల్లు మల్లయ్య,దాసరి శ్రీనివాస్,సిహెచ్ ప్రకాష్,కె. నారాయణ,చింతల రమేష్,ఎండీ.యాసీన్,ఎండి.సుభాన్,పుల్లూరి భూషణ్ఎస్ఎస్.పాండే,మాదాసి,గోపాల్,బొల్లు సత్యనారాయణ,గైని తిరుపతి,మేకల రాజయ్య,రామగుని గంగాధర్ గౌడ్,కొత్తపెల్లి సత్తయ్య,పి.రాములు,డి.రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అభ్యంతరకర పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు...



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మే 01(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా చెన్నూరు సోషల్ మీడియా ద్వారా వాట్సాప్,ఫేస్బుక్ లలో ఎవరైనా ఒక వ్యక్తికి ఒక వర్గానికి ఒక మతానికి సంబంధించి అభ్యంతరకర పోస్టులు పెడితే చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకుంటామని చెన్నూర్ సిఐ దేవేందర్ తెలిపారు.ఎవరైనా అభ్యంతరకర పోస్టులను గ్రూపులలో షేర్ చేస్తే గ్రూప్ అడ్మిన్ లపై చర్యలు తప్పవని ఆయన సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్లు అర్హులకే దక్కాలి..

అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు సంజీవ్




**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మే 01(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని గురువారం తెలంగాణ అంబేద్కర్ సంఘ ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు తౌటుసంజీవ్ కోరారు.మండలంలో వివిధ గ్రామ పంచాయతీలలో కొంతమంది కాంగ్రెస్ నాయకులు అర్హులను పక్కకు పెట్టి తమకు సంబంధించిన వారి పేర్లను లిస్టులో రాసి పంపడంతో కొన్ని గ్రామాలలో అనర్హులకు కూడా ఇందిరమ్మ ఇల్లు లిస్టులో పేరు వచ్చి అర్హులకు పథకం దక్కకపోవడంతో చాలామంది నిరాశకు గురవుతున్నారని తెలిపారు.ఇలాగే రెండ్లగూడ మందపల్లితో పాటు వివిధ గ్రామాలలో కమిటీ వారు తయారు చేసిన లిస్టు కాకుండా అధికారులు విచారించి అర్హులకు ఇందిరమ్మ ఇల్లు దక్కేలా చూడాలని ఆయన కోరారు. లేనిపక్షంలో మేము జిల్లాస్థాయి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంలో కూడా వెనకాడబోమని ఆయన తెలిపారు.

## జియాగూడ శ్రీశ్లోకద పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పలితాల్లో విజయదుందుబి మ్రోగించారు.




**మెహిదీపట్నం,మే 01(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ పరిధిలోని శాంతినగర్, పురాణపూల్ ప్రాంతంలోని శ్రీశ్లోకద స్కూల్స్ డైరే,ప్రిన్సిపల్ నాగేశ్వరరావు సూచలనలు, సలహాలు,సూచనలతో పాఠశాలలో 2024,25వ ??సంవత్సరానికి గాను 10వ తరగతి చదివి,162 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాసి 152 మంది ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ...పాఠశాలల్లో 95 శాతం ఉత్తీర్ణత సాధించారు.తమ పాఠశాలలో 600 మార్కులకు గాను దేవ్ దాత్ 564,అక్షర 562.సుశాంక్ 561,నాగశ్రేయ 556,అక్షిత్ గుప్తా 555 మార్కులు సాధించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఘనంగా విజయోత్సవ సంబరాలు జరుపుకుని మిఠాయిలు తినిపించుకున్నారు. నిష్ణాతులైన అధ్యాపకులచే బోధనలు అందుకుని,ఆహర్నిశలు విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఆత్మ విశ్వాసంతో తమపైనా నమ్మకం పెంచుకుని పరీక్షలు రాశారన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రతష్ జైస్వాల్,యం.తిరుమల్ రావు బి.అన్వేష్,పాద్యాయినిలు మాలతి రత్న కుమారి,సుచిత్ర పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో మెరుగైన విద్యాబోధన







**రామాయంపేట,మే 01(సూర్యరేఖ)** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్యా బోధన అందించడం జరుగుతుందని రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇంగ్లీష్, జువాలజీ అధ్యాపకులు యాదగిరి,స్వామి,లు అన్నారు.గురువారం మండలంలోని కోనాపూర్ గ్రామంలో అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు.పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ఇండ్లలోకి వెళ్లి ప్రభుత్వ కళాశాలలో విద్యా బోధనపై వారికి అవగాహన కల్పించారు. రామాయంపేట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనుభవం గల అధ్యాపకుల తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు. విశాలమైన తరగతి గదులతో పాటు ఇతర వసతులు ఉన్నాయని చెప్పారు.ప్రతి విద్యార్థి ప్రభుత్వ కళాశాలలో చేరాలని వారు సూచించారు. ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు బస్ పాస్ సౌకర్యం ఉపకార వేతనాలు అందించడం జరుగుతుందన్నారు. కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.కళాశాలలో బైపిసి ఎంపీసీ సిఈసి హెచ్ ఈసి గ్రూపులతో పాటు ఒకేషనల్ విభాగంలో ఎలక్ట్రికల్, ఆఫీస్ అసిస్టెంట్ షిప్,అకౌంటెంట్ టాక్సేషన్ గ్రూపులు తెలుగు ఇంగ్లీష్ మీడియంలో ఉన్నాయని విద్యార్థులకు వివరించారు.అధిక ఫీజులు చెల్లించి ప్రైవేట్ కళాశాలలో చేరి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఈ సందర్భంగా వారు సూచించారు. ప్రభుత్వ కళాశాలలో చేరేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నట్లు లెక్చరర్లు తెలిపారు.

## ప్రభూత్వం కార్పొరేట్ సంస్థలకు దాసోహమై, కార్మికుల కనీసవేత్తనాల అమలు పరచడం లేదు



**జీవన్ సింగ్.**

**మెహిదీపట్నం,మే 01(సూర్యరేఖ)**మేడే ప్రపంచ కార్మిక దినోత్సవంను పురస్కరించుకుని బీఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు దిలీప్ కుమార్ ఆద్వర్యంలో జియాగూడ మేకల మండి సర్కిల్ వద్ద జెండా ఆవిష్కరించి మేడే కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జీ ఠాకూర్ జీవన్ సింగ్ పాల్గొని జెండా ఎగురవేసి వేడుకలను ప్రారంబించి మిఠాయిలను పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నేడు సెలవు దినం అని కాకుండా,ప్రతి కార్మికుడు మేడే కార్మిక దినోత్సవ వేడుకలను సంతోశంగా జరుపు కోవాలన్నారు.ఏ పార్టీ అధికారంలోకి వచ్చిని ఆ ప్రభూత్వం కార్పోరేట్ సంస్థలకు దాసోహమై కార్మికులపై కవ్వంపు చర్యలకు పాల్పడి.కార్మికుల కనీసవేత్తనాల అమలుకు ముందుకు రావడం లేదన్నారు.కార్మిక కనీసం హక్కులు అమలు జరిగినప్పుడే ఆనందంతో జీవించగలమన్నారు. ఈ కార్యక్రమంలో జియాగూడ అధ్యక్షులు నరహరిచారి,బాబు,రమేష్,కుమార్ మల్లేష్ తదితర కార్మిక నాయకులు పాల్గోన్నారు.

# ఏక దంత మిత్ర మండలి తరుపున సన్మాన కార్యక్రమం





### ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు.

**బెల్లంపల్లి,మే 01(సూర్యరేఖ)**బొంతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 28వ వార్డుకి సేవలు అందించిన మున్సిపల్ కార్మికుడు చందు,కరెంటు డిపార్ట్మెంట్ నుండి సేవలు అందిస్తున్న గణపతికి వాటర్ సప్లై సేవలుఅందిస్తున్న కమల్,ఆశ వర్కర్ స్వరూపకి మేడే సందర్భంగా వారు వార్డుకు చేసిన సేవలను గుర్తించి వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రావుకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోగే ఇంద్ర కుమార్,లింగాల కిషోర్,నాగిశెట్టి పెద్ద రాములు, ముదెత్తుల సంపత్,ముల్కల్ల చిన్నులు చీటి పోషం కన్నెవేని ఓదెలు,నడిగొట్టు అంజయ్య నడిగొట్టు తిరుపతి,ముసిపాల్ మేనేజర్ మజద్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఆత్మహత్యాయత్నం..



**ఉమ్మడి ఆదిలాబాద జిల్లా,మే 01(సూర్యరేఖ** మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలో రొయ్యలపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రవీందర్ అనే నిరుపేద యువకుడు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు లేకపోవడంతో గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.కొంతమంది స్థానిక కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ జాబితాలో నుండి తన పేరు తొలగించి తమకు కావలసిన వారి పేర్లను లిస్టులో ఎక్కించారని ఆ బాధను భరించలేక అతడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.రవీందర్ మంచిర్యాల జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.గ్రామ కమిటీలపై నమ్మకం పెట్టుకోకుండా సంబంధిత అధికారులు లోతుగా విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### 10వ తరగతి 4వ సారి 100 శాతం ఉత్తీర్ణతతో ప్రభంజనం సృష్టించిన తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాల బాలికలు





**బెల్లంపల్లి,మే 01(సూర్యరేఖ)** 10వ తరగతి ఫలితాలలో తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల,కళాశాల బెల్లంపల్లి (బాలికలు-1) విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు. అక్షయ(557/600), సుహైరా(553/600), హరిణి(545/600),సంజన(536/600),రమ్యశ్రీ (534/600), భవిత(534/600) ఇలా 16 మంది విద్యార్థినులు 500కు పైగా మార్కులు సాధించారు.10వ తరగతి ఫలితాలలో 4వ సారి 100% ఉత్తీర్ణత సాధించడం పట్ల ప్రిన్సిపాల్ యం.డి.నీలు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినుల అంకితభావం,ఉపాధ్యాయుల కృషి ఫలితం టెమిరీస్ అధికారుల సహాయ సహకారాలతో ఉత్తమ ఫలితాలు వచ్చాయని ప్రిన్సిపాల్ యం.డి.నీలు విద్యార్థినులను సన్మానించి ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

### రామాయంపేటలో ఘనంగా మేడే కార్మిక దినోత్సవం..




**రామాయంపేట,మే 01(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో మేడే 139వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు అయ్యవారి లక్ష్మణ్ ఆధ్వర్యంలో గురువారం ఏఐటియూసి కార్మిక సంఘం నాయకులు జెండాను ఎగరవేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారతదేశంలో కార్మికులకు 8 గంటల పని దినాలు కల్పించాలని,4 లేబర్ కోడ్లను రద్దు చేసి 44 కార్మిక చట్టాలను ఇయస్ఐ,బోనస్,పెన్షన్ ను కనీస వేతనాలు అమలు చేయాలని,భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని,వారికి ప్రమాద బీమా రూ.10 లక్షలు ఇవ్వాలని అన్నారు.అదే దేశంలో బీడీ కార్మికులు కోటి.20 లక్షల మంది రాష్ట్రంలో 7 లక్షల మంది బీడీ కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు.అలాగే అంగన్వాడి,ఆశ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతన చట్టం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పార్వతి,రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్మాట స్వామి,జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఇమామ్,డిహెచ్ పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గౌతమ్,కార్మిక సోదరులు మర్కు రాములు,భూమయ్య,నర్సింలు,ప్రభాకర్ గౌడ్,సిద్ధరాములు,అల్లాడి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్ టియుసి కార్యాలయంలో మేడే జెండా ఆవిష్కరణ






బెల్లంపల్లి,మే01(సూర్యరేఖ) బెల్లంపల్లి పట్టణంలోని ఐఎన్ టియుసి కార్యాలయంలో గడ్డం వినోద్ వెంకట్ స్వామి ఎమ్మెల్యే ఆదేశానుసారం మత్తమారి సూరిబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ ముచ్చర్ల మల్లయ్య,పట్టణ అధ్యక్షుడు ఎంఎ.నయీమ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాతరి స్వామి,టిపిసిసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆధ్వర్యంలో మ్యాదరి శ్రీధర్ ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షుడు సమక్షంలో నాయకుడు కృష్ణమోహన్ కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల కార్యకర్తలు, నాయకుల నేతృత్వంలో మేడే జెండా ఎగురవేసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్వర్గీయ కాక వెంకట్ స్వామి సింగరేణి కార్మికులకు పెన్షన్ ఇప్పించిన ఘనత, అదేవిధంగా గతంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ చెన్నూరులో మాజీ మంత్రిగా ఉన్నప్పుడు పవర్ ప్లాంట్ తీసుకవచ్చి ఎంతోమంది కార్మికులకు ఉద్యోగ ఉపాధి కల్పించిన ఘనత,అలాగే ప్రైవేట్ సంస్థల ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించిన ఘనత గడ్డం కుటుంబం చెందుతుందని కార్మికులకు ఎప్పుడు ఎల్లవేళలా సహకారంగా ఉంటారని కొనియడం జరిగింది.

# బాల్యవివాహాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత







జిల్లా ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ రాజు

రామాయంపేట,మే 01(సూర్యరేఖ) బాల్యవివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జస్టిస్ ఫర్ చిల్డ్రన్ విజన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఎన్జీఓ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ రాజు అన్నారు.ఎన్జీఓ డైరెక్టర్ వంగరీ క్రైస్ట్ ఆదేశానుసారం బాల్య వివాహాలపై జిల్లాలోని దేవాలయాలు, మజీదులు చర్చిలు కాలనీలు,అంగన్వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ...బాల్య వివాహాలు చేయడమంటే చిన్న పిల్లలపై అత్యాచారాలు ప్రోత్సహించడం లాంటిదన్నారు. పూజారులు, ఫాస్టర్లు,ముస్లిం మతపెద్దలు పెళ్లిళ్లు చేసే సమయంలో అమ్మాయి అబ్బాయి మేజర్లు అయితేనే వివాహాలు జరిపించాలన్నారు.బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే రూ.లక్ష జరిమానతో పాటు రెండు సంవత్సరాల జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆలయాలు చర్చిలు,మజీద్,లలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీభారత్ ప్రతిజ్ఞ చేయించామన్నారు. అనంతరం భక్తులు పూజారులు.వంగరీ క్రైస్ట్ విజన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు.

# ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

### ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్




ఉప్పల్,మే 01(సూర్యరేఖ) రామంతాపూర్ లో ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఆధ్వర్యంలో గురువారం మేడే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మేడే వేడుకలకు ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్లు ఐకమత్యంగా కలిసి హక్కుల సాధన కోసం పోరాటం చేయాలన్నారు.ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి,ల దృష్టికి తీసుకెళ్లి ఎలక్ట్రికల్ టెక్నీషియన్లకు ప్రభుత్వం తరఫున అందాల్సిన పథకాలు వచ్చేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎవరైనా ప్రమాదాల గురైన అనారోగ్యం పాలైన హాస్పిటల్ లో చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసేందుకు కృషి చేస్తానన్నారు.గ్రేటర్ ఎలక్ట్రికల్,టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు కొండా బాలిరెడ్డి, రామంతాపూర్ అధ్యక్షులు గణేష్,లు వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్, వెంకటేష్ గౌడ్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో పాలాభిషేకం..

కామారెడ్డి,మే01(సూర్యరేఖ) కేంద్ర కేబినెట్ సమావేశంలో జనగణనతో పాటు కులగణన చేయాలని నిర్ణయించిన మేరకు హర్షం వ్యక్తం చేస్తూ ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ గంధ మల్ల ఆనంద్ గౌడ్ పిలుపుమేరకు ఓబీసీ మోర్చా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు తోట బాలరాజు అధ్యక్షతన ఓబిసి పట్టణ అధ్యక్షులు ఉప్పు లక్ష్మీపతి ఆధ్వర్యంలో భారత ప్రధాని శ్రీ నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంజిత్ మోహన్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతరాజు,వెంకటేష్,పెరిక, గోపు స్వామి ఓబిసి పట్టణ ప్రధాన బిజెపి పట్టణ అధ్యక్షులు మోటూరి శ్రీకాంత్,ఓబిసి పట్టణ ప్రధాన కార్యదర్శి కానకుంట గోవర్ధన్,జిల్లా అధికార ప్రతినిధి అవధూత నరేందర్,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నంది వేణు,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ప్రవీణ్,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎంకే రామచంద్రం ఓబిసి పట్టణ ఉపాధ్యక్షులు పి.బి లింగం,ఓబీసీ పట్టణ కార్యదర్శి రాజేంద్రప్రావు, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు రజనీకాంత్,బిజెపి సీనియర్ నాయకులు అల్లం ప్రభాకర్ రెడ్డి,ఎనుగు శ్రీధర్ రెడ్డి,లు పాల్గొన్నారు.జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు పట్టణ అధ్యక్షులు మోటూరి శ్రీకాంత్,మరి ఓబిసి అధ్యక్షులు తోట బాలరాజు,పెరిక వెంకటేష్ మాట్లాడుతూ.. జనగణనతో పాటు కుల గణన చేయాలని కేబినెట్లో మోడీ తీసుకున్న నిర్ణయానికి తాము సంతోషం వ్యక్తం చేస్తూ మోడీకి పాలాభిషేకం చేశామని,ఈ నిర్ణయము భారతదేశ ప్రజలు హర్షించదగినది అని,తెలంగాణలో కాంగ్రెస్ చేసిన కులగనన అస్తవ్యస్తంగా అడ్డదిడ్డంగా తప్పులు తడకగా ఉన్నదని,ఇప్పుడు కేంద్రం చేపట్టబోయే జనగణన కులగననతో అన్ని వర్గాల జనాభాపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని,దాని ప్రకారమే ప్రభుత్వ పథకాలు ఇతర స్కీములు వర్తింప చేయబడతాయని తెలిపారు. ఇలాంటి సాహసోపేత నిర్ణయం మోడీ సాధ్యమని,గత ప్రధానులెవ్వరు ఇలాంటి ధైర్యం చేయలేదని పేర్కొన్నారు.

# శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు..








శివంపేట,హైదరాబాద్,మే 01(సూర్యరేఖ) హైదరబాదులో గల స్ఫూర్తినగర్ బండ్లగూడ జాగిర్ లో గల శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి దివ్య ఆశీస్సులతో ధ్యానమనోప్రస్థాన నందు 85వ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ గౌరీశంకర్ మాట్లాడుతూ.. గురువు వివరించిన భౌతిక ఆధ్యాత్మిక జీవితం ప్రత్యేకత వివరించారు.మనిషి-మనసు మధ్య సఖ్యత సామరస్యతకు యోగ సాధన ధ్యానమనోప్రస్థానమ్ మేలు చేస్తుంది. కార్యక్రమంలో భాగంగా గురువు సూచించిన ప్రస్థాన ధ్యానం ఆసన,ప్రాణాయామ ధ్యానము నిర్వహించారు.ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ఉచిత ఆఫ్లైన్ కంప్యూటర్ కోర్సుల ద్వారా సుమారుగా 2000 మందికి శిక్షణ దాదాపుగా 20 చలివేంద్రాలు నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా పేద విద్యార్థులకు సైకిళ్లు, పేదలకు వస్త్ర బహూకరణ అనంతరం దాదాపు 700 మంది భక్తులు కార్యక్రమానికి హాజరై వారందరూ కూడా గురువుగారి దివ్య ఆశీస్సులు తీసుకొని మహా ప్రసాదం స్వీకరించారు.భౌతికం ఆధ్యాత్మికం,ఈ రెండు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి.అప్పుడే మనం భౌతిక జీవితం మీద ఆధ్యాత్మిక సత్యాన్వేషణ సౌధం నిర్మించడానికి అవకాశం ఏర్పడుతుంది.నిరంతరం మనం ఎప్పుడైతే ధ్యాన ప్రక్రియ కొనసాగిస్తామో,అప్పుడు అంతరాత్మ యొక్క ఆత్మీయత కొనసాగుతుంది విశ్వమాతను కూడా దర్శించవచ్చు. ఇంతకన్నా మానవ పరిణామంలో ఇంకా లేదు.ఈ ప్రయత్నంలో జీవితానికి చివరిది ఇదే. అమరత్వంతో ఆనందిస్తూ,జీవితాన్ని మంచిగా మలచుకోవచ్చు..

# మేడే స్ఫూర్తితో ఉద్యమిద్దాం,కార్మికుల హక్కులు,చట్టాలను కాపాడుదాం





**సంఘటిత,అసంఘటిత కార్మికులమంతా ఐక్యంగా ఉద్యమిద్దాం,కార్మిక రాజ్యాన్ని స్థాపిద్దాం..**

**బెల్లంపల్లి,మే01 (సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజక వర్గంలోని నెన్నెల కన్నెపల్లి,తాండూర్ బెల్లంపల్లి మండలాలతో పాటు బెల్లంపల్లి పట్టణంలోని మార్కెట్ ఏరియాలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందు ఎంసిపిఐ(యు)పార్టీ జెండా,కన్నాల కొత్తబస్టాండ్ చౌరస్తాలోని ఎంసిపిఐ(యు)పార్టీ అమరవీరుల స్థూపం పార్టీ కార్యాలయం కన్నెపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో 139వ మేడే సందర్భంగా ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లాకార్యదర్శి ఏఐసిటియు రాష్ట్ర నాయకులు సబ్బని రాజేంద్రప్రసాద్, ఎంసీపీఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్,పార్టీ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఏఐఎఫ్ డి డబ్ల్యూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దుర్గ లక్ష్మి,కామెర పద్మ జెండాలను ఎగరవేశారు. కార్మికుల,కర్షకుల త్యాగాలను పోరాటాలను చికాగో నగరంలో 1886లో జరిగిన ఉద్యమాలను వివరిస్తూ కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలను ఉధృతం చేయాలని, కార్మిక చట్టాలను కాలరాస్తున్న ఈదేశంలో వేలాది పరిశ్రమలను మూసివేస్తున్న మోడీకి ప్రియమిత్రులైన ఆదాని,అంబానికు అప్పగిస్తూ ప్రయివేటు పరం చేస్తున్న,కార్పోరేట్ వ్యక్తుల ప్రయోజనాల కోసమే పనిచేస్తున్న నిరుద్యోగ సమస్యను దినదినము పెంచుతున్న ప్రజా కార్మిక,రైతు వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలని కోరారు.కష్టజీవుల రాజ్యం కోసం కడవరకు పోరాడాలని,ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ (యు)పార్టీ నాయకులు మహేష్,రాజశేఖర్ మల్లేష్,సతీష్,రాజ సులోచన రాధ,అమర్త్య రామకృష్ణ,దుర్గం రాజేశ్వరి దుర్గం గంగక్క,మల్లేష్ జుమిడి రాజ్ కుమార్ ధర్మయ్య రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# వడగళ్ల వాన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి





**ఇండ్ల బాధితులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి..రైతులను ఆదుకోవాలి బిజెపి నేత కొయ్యల ఏమాజి**

**బెల్లంపల్లి,మే 01(సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెన్నెల మండలం గుండ్ల సోమారం మెట్పల్లి,ఆవుడంచిన్న వెంకటాపూర్ చిట్టాపూర్ నందులపల్లి గ్రామాల్లో నిన్న కురిసిన అకాల వడగళ్ల వానతో నష్టపోయిన బాధితులను రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి నేత రాష్ట కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు.గురువారం ఆయన నెన్నెల మండల అధ్యక్షులు శేఖర్ తోపాటు గడ్డం శ్రీనివాస్ గౌడ్,కూనరపు రాజన్న రత్నం అరుణ్, దుర్గం శంకర్,బిజెపి నాయకులతో కలిసి గుండ్ల సోమారం,చిట్టాపూర్ గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించి నష్టపోయిన పంట పొలాలను,దెబ్బతిన్న ఇండ్లను బెల్లంపల్లి ఆర్డీఓ కృష్ణ,నెన్నెల తహసీల్దార్,ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ...ఇండ్లు నష్టపోయిన బాధితులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.వరి పంట నష్టం జరిగిన రైతులకు ఎకరానికి లక్ష రూపాయలు,మామిడి పంట నష్టానికి మామిడి చెట్ల సంఖ్యను బట్టి ఎకరానికి లక్ష నుండి రెండు లక్షల వరకు,ఇతర పంటలకు కూడా వ్యవసాయ అధికారులు సర్వే నిర్వహించి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అనేక గ్రామాల్లో రైతులు తీవ్రంగా నష్ట పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.గుండ్ల సోమారం గ్రామంలో దుర్గం నారాయణ పాపయ్య ఇండ్లు పూర్తిగా గాలికి ఎగిరి పోయాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శేఖర్,మాజీ అధ్యక్షుడు శైలేందర్ సింగ్,జిల్లా కార్యదర్శి గోవర్ధన్,సీనియర్ నాయకులు కేశవరెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రావణ్ కుమార్,దుర్గం శంకర్ నారాయణ శ్రీనివాస్ గౌడ్, అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

# కాటేపల్లిలో మరణించిన వారికి ప్రభుత్వం రూ.25 కోట్ల లక్షలు ఎక్స్రేసియా ఇవ్వాలి





**కురుమ సంఘం డిమాండ్**

**హైదరాబాద్,మే 01 (సూర్యరేఖ)** యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో ఉన్న ప్రీమియర్ లీగ్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలో భారీ పేలుడు సంభవించి మరణించిన వారి ముగ్గురి కుటుంబాలకు ఒక్కొక్కరి కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి,హైకోర్టు మాజీ సహాయ ప్రభృత్వ న్యాయవాది గొరిగే మల్లేష్, కురుమ,సంఘం నాయకులు జన్ని రఘు కురుమ, గొరిగే పెద్ద మల్లేష్ కురుమ,ఐలయ్య కురుమ,గణేష్, లు డిమాండ్ చేశారు.గురువారం యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బుగ్గ లింగ స్వామి పులిగిల్ల,బర్ల శ్రీకాంత్ కురుమ కాచారం,శ్రీకాంత్ యాదవ్ మిగతా వ్యక్తులకు కూడా పూర్తిస్థాయిలో చికిత్స నిమిత్తం ఎంత డబ్బులు ఖర్చైనా కంపెనీ యాజమాన్యం పూర్తిగా భరించాలని తదుపరి విశ్రాంతి సమయంలో వారికి అయ్యే ఖర్చులు కంపెనీ యజమాన్యం భరించాలని ప్రతి ఒక్కరికి రూ.10 లక్షలు ఎక్సగ్రేషియ చెల్లిచాలని యజమాన్యన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి కుటుంబసభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.డాక్టర్ షరీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ తో మాట్లాడి వారి ప్రాణాలను కాపాడాలని కోరారు.కాటేపల్లి లోని ఎక్సప్లోశివ్ కంపనీ వద్ద పరిశీలించారు.కంపెనీ ఎండి. టి.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ...సుమారు రూ.25 కోట్లలు నష్టం జరిగిందని తెలిపారు. చనిపోయిన వారికి కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం పరిహారం చెల్లించూస్తామని తెలిపారు.గాయాలైన వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని కురుమ సంఘం నేతలకు వివరించారు.

## కేంద్ర జన,కులగణన వల్ల బీసీ,ఎస్సీ,ఎస్టీ బడుగు బలహీనవర్గాలకు ప్రయోజనం..

గుర్రం శివశంకర్.



**మెహిదీపట్నం,మే 01(సూర్యరేఖ)** భారత దేశంలోని బీసీ,ఎస్సీ ,ఎస్టీ బడుగు బలహీనవర్గాల ప్రయోజనం కోసం దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం త్వరలో జన,కులగణను నిర్వాహిస్తుందని భారతీయ జనతా పార్టీ కార్వాన్ నియోజకవర్గం,జియ్యగూడ డివిజన్ ఓబిసి మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శిగుర్రం శివశంకర్ అన్నారు.గుడిమల్కాపూర్ డివిజన్ శారదనగర్ సర్కిల్ లోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఓబిసి మోర్చా ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర ప్రతిమకు గుర్రం శివశంకర్ పాల్గొని పాల అభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుని త్వరలో జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టనున్నట్టు భేటీలో ఈ నిర్ణయం తీసుకుందని తేలిపారు.నమ్మిన సిద్ధాంతాల కోసం నిరంతరం పరితపిస్తున్న దేశ ప్రధాని నరేంద్రమోది,కేంద్ర హోంశాఖ మంత్రి అమీతషాల సారద్యంలొ దేశానికి సుస్థీర పాలన అందిస్తున్నారని కొనియాడారు.ప్రపంచ దేశాల సరసన భారత దేశాని నిలిపి ప్రధాని నరేంద్రమోది పాలన కొనసాగిస్తున్నారన్నారు.ఆయనను ప్రపంచ దేశాలు పెద్దన్న అని అత్యంత గౌరవ ప్రదంగా ఆహ్వానించి సత్కరిస్తూ,వారి సరసన నిలుపు కుంటున్నారంటే భారతదేశనికి గౌరవం పెరిగినట్టేయని అన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం. కైలాస్ శ్రీనివాసరావు



**కామారెడ్డి,మే01(సూర్యరేఖ)**గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శుభం ఫంక్షన్ హాల్ లో జరుగుతోందని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీమంత్రి షబ్బీర్ అలీ హాజరవుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.షబ్బీర్ అలీతో పాటు బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి,జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మి కాంతారావు,ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు,రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మన్ కాసుల బాలరాజ్,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్,ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు ఏనుగు రవీందర్ రెడ్డి,కామారెడ్డి మాజీ శాసనసభ్యులు యూసుఫ్ అలీ,లు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.కావున కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ నాయకులు కార్యకర్తలు మాజీ జెడ్పీటీసీలు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు కౌన్సిలర్లు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశం విజయవంతం చేయాలని కైలా శ్రీనివాసరావు తెలిపారు.

## నిజాంపేట నూతన తాహసిల్దార్ గా ఎ.శ్రీనివాస్




**నిజాంపేట,మే01(సూర్యరేఖ)** నిజాంపేట మండల తాహసిల్దారుగా ఎ.శ్రీనివాస్ పదవి బాధ్యతలను బుధవారం స్వీకరించారు. గతంలో సీసీఎల్ ఏ కార్యాలయంలో విధులు నిర్వహించి పదోన్నతిలో బదిలీపై నిజాంపేట మండలానికి వచ్చారు.మండల ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

# శ్రీ వైష్ణవి ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థుల అపూర్వ విజయం

**పదో తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత..**



**హైదరాబాద్,మే01(సూర్యరేఖ)** రామచంద్రాపురం మండలం,సంగారెడ్డి జిల్లా బీరంగూడ శిరిడి సాయికాలనిలోని శ్రీ వైష్ణవి ఒలింపియాడ్ స్కూల్ మరోసారి అద్భుతమైన ఫలితాలు సాధించింది.బుధవారం విడుదలైన పదవ తరగతి (పదవ తరగతి )పరీక్షల్లో పాఠశాల విద్యార్థులందరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించి తమ సత్తా చాటారు.ముఖ్యంగా పాఠశాలలోని 27 మంది విద్యార్థులు 500 పైన మార్కులు సాధించడం విశేషం.డి.వైష్ణవి అనే విద్యార్థిని అత్యధికంగా 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది.దీంతో పాఠశాలలో సంబరాల వాతావరణం నెలకొంది.ఈ అపూర్వ విజయం విద్యార్థుల నిరంతర శ్రమ,పట్టుదల, అంకితభావానికి నిదర్శనంగా నిలిచింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సోనుకుమార్ యాదవ్,విద్యార్థుల ఉత్తమ ఫలితాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు.ఈ ఘన విజయం కేవలం విద్యార్థుల అవిరళ కృషి ఫలితమే కాకుండా,ఉపాధ్యాయుల నిరంతర ప్రోత్సాహం,వారి అంకిత భావానికి కూడా తార్కాణమని కరస్పాండెంట్ బి.సుషిల్ వర్మ పేర్కొన్నారు.శ్రీ వైష్ణవి ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారికి అత్యుత్తమమైన,నాణ్యమైన విద్యను అందించడమే ఈ అపూర్వ విజయానికి ప్రధాన కారణమని ప్రిన్సిపాల్ సోను కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. అంతేకాకుండా,అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థుల తల్లిదండ్రులను,అలాగే ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరినీ పాఠశాల డైరెక్టర్ హరిప్రియ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులఅకుంఠిత దీక్ష, అలుపెరగని కఠోర శ్రమ,వారి యొక్క బలమైన పట్టుదలే ఈ అద్భుతమైన విజయాన్ని సాధ్యం చేసిందని ఆమె గర్వంగా తెలిపారు.ఈ ప్రత్యేక అభినందన కార్యక్రమంలో శ్రీ వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ హరిప్రియ ,కరస్పాండెంట్ సుషిల్ వర్మ ,ప్రిన్సిపల్ సోనుకుమార్ యాదవ్ ఇన్చార్జి మేఘన,పాఠశాల ఉపాధ్యాయులు,ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులందరూ కలిసి విద్యార్థులప్రకాశవంతమైన భవిష్యత్తును ఆకాంక్షించారు.ఇదే స్ఫూర్తితో రాబోయే విద్యా సంవత్సరాల్లోనూ విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# ఉప్పల్ లో సిపిఎం,సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం





**ఉప్పల్,మే 01(సూర్యరేఖ)** ఉప్పల్ సర్కిల్ పరిధిలో విస్తృతంగా వాడవాడలా సిపిఎం పార్టీ,సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను ఘనంగా నిర్వహించారు. చిల్కానగర్ ఉప్పల్ రామంతపూర్,హబ్సిగూడ, ఉప్పల్ పారిశ్రామిక వాడలలో జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది.ఈసీఐఎల్ సిఐటియు ఆఫీస్ నుండి ఉప్పల్ బీరప్పగడ్డ సిఐటియు ఆఫీస్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఉప్పల్ సిఐటియు కార్యాలయంలో రాష్ట్ర నాయకులు డి.జి.నర్సింగ్ రావు జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా బైక్ ర్యాలీ ముగింపు సందర్భంగా సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ డి.జి.నర్సింగ్ రావులు మాట్లాడుతూ...కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని మే 20న దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు,కర్షకులు పాల్గొని కార్మిక చట్టాలను కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సత్యం, కార్యదర్శివర్గ సభ్యురాలు కే.రవి ఎం.వినోద సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ.అశోక్,జె.చంద్రశేఖర్, సిఐటియు నాయకులు జి.శ్రీనివాసులు జె.వెంకన్న గణేష్ ఉప్పల్ సర్కిల్ నాయకులు ఎం.డి.గౌస్ జై.లలిత ఊర్మి నాగరాజు వై.వెంకటేశ్వర్లు ఏం.అశోక్ రెడ్డి,స్వామి భీష్మచారి శేషు,వెంకటేష్ పట్టాభి రామయ్య గంగారాం మధు శేఖర్,హీరాలాల్, యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డు అందుకున్న రాంశెట్టి నరేందర్



**మందమర్రి,మే 01(సూర్యరేఖ)** ప్రపంచ కార్మిక దినత్సవం మేడే సందర్భంగా సింగరేణి నుంచి శ్రమశక్తి అవార్డుకు ఎంపికైన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్ రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డు అందుకున్నారు.139వ మేడే ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో వివిధ కార్మికరంగాల్లో కార్మికులకు విశిష్ట సేవలందించిన వివిధ కార్మిక నాయకులకు తెలంగాణ ప్రభుత్వ అత్యున్నతస్థాయి అవార్డు "శ్రమశక్తి" అవార్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఇతర మంత్రుల చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు.సింగరేణిలో మందమర్రి ఏరియాలోని కేకే 5 గనిలో అసిస్టెంట్ చైన్ మెన్ గా విధులు నిర్వహిస్తు ఐఎన్టియూసి మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కార్మిక వర్గానికి సేవలందిస్తున్న రాంశెట్టి నరేందర్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ. తెలంగాణ ప్రజల అభిమాన నాయకుడైన సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ అవార్డును తీసుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తనకు ఇంతటి గొప్ప అవకాశాన్ని కల్పించిన ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి,ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్,లకు ఎల్లపుడు రుణపడి ఉంటానని అన్నారు.ఈ అవార్డు తనపై ఇంకా బాధ్యతను పెంచిందని,కార్మికుల న్యాయమైన హక్కులకై,వారి సమస్యల పరిష్కారానికై బిజనక్ ప్రసాద్ నాయకత్వంలో పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియాకు చెందిన ఐఎన్టియూసి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య,ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య,కేంద్ర సంయుక్త కార్యదర్శి జగన్నాథ చారి,ఏరియా కార్యదర్శి దొరిశెట్టి చంద్రశేఖర్, నాయకులు శ్రీనివాస్,సంపత్,బాబు తదితరులు పాల్గొని నరేందర్ కు అభినందనలు తెలియజేశారు.

## రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ గా కృష్ణారెడ్డి



**రాజేంద్రనగర్,మే 01** రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ గా కృష్ణారెడ్డి బదిలీ అయ్యారు.కృష్ణారెడ్డి ప్రస్తుతం హైదరాబాద్ డిపో 1 డిఎంగా పనిచేస్తున్నారు.రాజేంద్రనగర్ డిపో మేనేజర్ గా పనిచేస్తున్న వేణుగోపాల్ హైదరాబాద్ -1డిపో మేనేజర్ గా బదిలీ అయ్యారు.

## నస్కల్ బీటి రోడ్డు పనులు ప్రారంభం..




**నిజాంపేట,మే01(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డుకు బీటీ రోడ్డుపనులు ప్రారంభించారు.గత మూడు ఏళ్లుగా రోడ్డు బాగోలేక జనాలుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుతో చొరవతో బీటి రోడ్డు పనులు ప్రారంభం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.బీటి రోడ్డు పనులకు సహకరించిన ఎమ్మెల్యేకు నస్కల్,రాంపూర్ నందగోకుల్, నగరం గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి..




**నిజాంపేట,మే01(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన యాడారం లత,లింగా గౌడ్,ల కుమార్తె శ్వేత వివాహానికి బుధవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,మాజీ కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్,నస్కల్ మాజీ సర్పంచ్ విజయ్,దుబ్బరాజా గౌడ్,కేశల యాదగిరి,నగేష్, వెంకటస్వామిగౌడ్,నగేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు..



**మెహిదీపట్నం,మే01(సూర్యరేఖ)** తెలంగాణ భారతీయ జనతా పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి శ్రీ తివారిని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయం సహకార దర్శి ప్రభు పూజారి తధితరులు తెలిపారు.

# మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం





**జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్**

**కామారెడ్డి,మే01(సూర్యరేఖ)** మేడే సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ...మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను రద్దుచేసి కొత్త 4 లేబర్ కోడ్,లను తీసుకురావడం కార్మిక ద్రోహం అని అన్నారు.వీటికి నిరసనగా మే 20న దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం ఏడు కోట్ల మంది కార్మికులకు మాత్రమే ఉద్యోగ భద్రత తగిన వేతనాలతో జీవిస్తున్నారని,మిగతావారు బతుకు భద్రత లేక కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కోర్టుల గురించి గొప్పలు వల్లించే కేంద్ర ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం అనే సుప్రీంకోర్టు తీర్పును ఎందుకు అమలు చేయడం, లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చివరికి కార్మికులు జీవించడానికి సరిపడే వేతనాలు ఇవ్వాలని పోరాడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో బిజెపి కేంద్ర ప్రభుత్వం 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేస్తూ మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోట్స్ ఆమోదించి అమలు చేయడం వల్ల కార్మికులు యజమానులకు కట్టు బానిసలుగా మారుతారని అన్నారు. సమ్మె వేతనాల గురించి బేరసరాలు లేకుండా చేయడం అధిక పనిగంటలు నియమిత కాలపరిమితి గల ఎంప్లాయ్మెంట్ ఉండే విధంగా నిబంధనలు పరిశ్రమల మూసివేత కార్మికుల తొలగింపునకు సులభతర అవకాశాలను కోర్సులో పొందుపరచాలని అన్నారు ఇది పూర్తిగా కార్మికుల హక్కులను హరించడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.అసంకటిత కార్మిక వర్గానికి ఏ విధమైన సామాజిక భద్రత లేదని అన్నారు.కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్లు కార్మికులరైజేషన్ చేసి ప్రభుత్వమే కార్మికుల రిక్రూట్మెంట్ చేసుకోవాలని,ఏజెన్సీ వ్యవస్థలను రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రతకై జీవించడానికి సరిపడే వేతనాలు పెన్షన్ పెంపు కార్మిక వ్యతిరేక లేబర్ కోర్సు అమలు నిలుపుదల కోసం మే డేస్ పూర్తిగా మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పోరాటానికి సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్ సిఐటియు,నాయకులు రాజనర్సు ప్రభాకర్ మహబూబ్ సంతోష్ ప్రవీణ్,ప్రభు,దీవెన శివ రాజవ్వ సువర్ణ సాయవ్వ రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో సమ్మె హక్కును కాపాడుకుంటాం





## సిఐటియు ఆధ్వర్యంలో ఏరియాలో మేడే వేడుకలు

**మందమర్రి,మే 01(సూర్యరేఖ)** ఐక్యతకు నిదర్శనంగా నిలిచిన మేడే స్ఫూర్తితో ప్రాణాలను అర్పించినటువంటి వీరులను స్మరించుకుంటూ పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను రక్షించుకోవాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు.ప్రపంచ కార్మిక దినోత్సవం 139వ మేడే రోజును పురస్కరించుకొని గురువారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మందమర్రి ఏరియాలోని అన్ని గనులపై ఆయా పిట్ సెక్రటరీలు జెండా ఆవిష్కరించారు.ఆయా గనులపైకి ముఖ్య అతిథులుగా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ నాగరాజు గోపాల్ హాజరై కేకే ఓసిపిలో జెండా ఆవిష్కరించగా,బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకట స్వామి కాసిపేట 2 గనిపై, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి రామకృష్ణాపూర్ సిహెచ్పి,సివిల్ కార్యాలయంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య,బ్రాంచ్ సెక్రటరీ అల్లి రాజేందర్ కేకే 5గనిపై, శాంతి ఖని మైన్ లో అబ్బోజి రమణయ్య జెండా ఆవిష్కరించారు.ఇట్టి వేడుకల్లో జడల ప్రవీణ్, నాగరాజు హాజరయ్యారు.సివిల్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య ఆహ్వానితులుగా హాజరై జెండా ఆవిష్కరణ అనంతరం వారు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న నాలుగు లేబర్ కోడలలో సమ్మె లేకుండా చేసేలా కుట్ర పన్నుతుండగా చికాగో అమరవీరుల స్ఫూర్తితో సమ్మె హక్కును కాపాడుకుంటామని 8గం.ల పని కోసం చికాగోలో పలువురు కార్మికులు అమరులయ్యారని వారి స్ఫూర్తితో పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి వెనక్కు తీసుకునేలా చేస్తామని అన్నారు. కలిసి మెలిసి ఉండే శ్రామికుల మధ్య కులం, మతం పేరుతో చిచ్చు పెడుతూ కార్మికులను విడగొట్టాలనీ చూసే వారికి తగిన బుద్ధి చెప్పేలా మేమంతా శ్రామికులం అంటూ అన్నదమ్ముల వలె కలిసి ఉండాలన్నారు.ప్రతి కార్మికుడు తన వంతు బాధ్యతగా నాటి అమరవీరుల స్ఫూర్తితో ఆందోళనలు ప్రదర్శనలో పాల్గొనాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా మే 20న జరిగే సమ్మె ను విజయవంతం చేసి నరేంద్రమోడీ కార్మిక వ్యతిరేక విధానాల పట్ల తమ నిరసనను రోడ్లపైకి వచ్చి ర్యాలీలు ధర్నాల ద్వారా తెలుపాలని వారు పిలుపునిచ్చారు. యూనియన్ల జెండా రంగులు వేరైనా నేడు కార్మికుల చికాగోలో అమరవీరులైన కార్మికుల స్ఫూర్తితో ఎర్రజెండాను ఎగురవేస్తారని అంతటి ప్రాముఖ్యత ఎర్ర జెండాకు ఉందన్నారు. వేతనాల పెంపుకై ఎర్రజెండా వైపు చూసే కార్మికులను రాజకీయ అధికారం వచ్చేసరికి ఎర్రజెండా వైపు చూడకుండా తాత్కాలిక? ప్రలోభాలకు గురిచేస్తూ ఐదు సంవత్సరాల కాల పరిమితి వరకు తమ చుట్టూ తింపుకుంటున్న ప్రజా ప్రతినిధుల వైఖరినీ కార్మికులు గమనించాలని అన్నారు.అనంతరం మందమర్రి మార్కెట్లోని అంబేద్కర్ విగ్రహం నుండి మార్కెట్లో ఏరియాలోని యూనియన్ కార్యాలయం వరకు నినాదాలతో పాదయాత్ర చేస్తూ ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కమిటీ,అన్ని గనుల ఫిట్ సెక్రటరీలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కల్వకుంటలో ప్రారంభమైన పెద్దమ్మ తల్లి ఉత్సవాలు..



**నిజాంపేట,మే01(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం అయినటువంటి పెద్దమ్మ తల్లి ఆలయ ఆరవ వార్షికోత్సవంలో భాగంగా మొదటి రోజు మహా గణపతిపూజ హెూమం, అభిషేకం,గంగాదేవి తిప్పోత్సవం,పోచమ్మదేవి బోనాల కార్యక్రమం చేపట్టారు.మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాలలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికృపకు పాత్రులు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చింతల స్వామి,రంగ నర్సింలు,రాధా కిషన్, ముదిరాజ్ కులస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు




**నిజాంపేట,మే01(సూర్యరేఖ)**మండల కేంద్రంలో గురువారం మేడే పురస్కరించుకుని హమాలీ సంఘం గ్రామపంచాయతీ,పారిశుద్ధ కార్మికుల ఆధ్వర్యంలో సిపిఎం జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...హక్కుల కోసం పోరాడిన కార్మికుల విజయ గీతిక శ్రమజీవుల సంఘటిత ప్రతీక మేడే అని కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు బాగులు ఉపాధ్యక్షులుసురేందర్, కోశాధికారి ఎల్లం,సిపిఎం నాయకులు నవీన్, పారిశుద్ధ కార్మికులు ఇందిరా,కుమార్,హమాలి సంఘం,జిపి కార్మికులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## చేగుంటలో ఘనంగా మేడే సంబరాలు..



**చేగుంట,మే 01(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో పారిశుధ్య కార్మికుల అధ్యక్షులు తలారి లింగం చేతిలో మీదుగా మేడే జెండా ఆవిష్కరణ జరిగినది.ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ...గత నాలుగు నెలల నుండి ఈ ప్రభుత్వం వేతనాలు ఇవ్వడం లేదని,వేతనాలు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.ఏ సఫాయి కార్మికుడైన పారిశుధ్య పనులు చేస్తూ చనిపోతే గ్రేటర్ హైదరాబాద్ లో రూ.25 లక్షలు ఇస్తున్నారో, అదేవిధంగా గ్రామపంచాయతీ లో కూడా 25 లక్షల బీమా ఇవ్వాలని కోరారు.ఈఎస్ఐ పిఎఫ్ కొన్ని గ్రామపంచాయతీలో చెల్లించడం లేదు. ఈఎస్ఐ పీఎఫ్ కూడా చెల్లించాలని కోరుతున్నామన్నారు.మా గ్రామపంచాయతీ వేతనాల గురించి అధికారులు ఇన్చార్జి మంత్రి, ముఖ్యమంత్రి పట్టించుకోని గ్రామపంచాయతీ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.కొన్ని కంపెనీల్లో 12 గంటల డ్యూటీ చేయిస్తున్నారు.కార్మికులకు మాత్రం ఎన్ని గంటలు డ్యూటీ మాత్రమే ఉంటుంది.గనక కలెక్టర్ స్పందించి కంపెనీలపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చిట్టపోయిన శ్రీనివాస్, గడ్డమీది సత్యనారాయణ,దాలే రాములు,కన్నె లలిత,ఎర్ర సాయమ్మ పొట్టి వెంకటి,అంతు నవీన్, జ్యోతి,సిరిగోజి సువర్ణ, సింధు,కృష్ణ వెంకటి, నవీన్, నందులక్ష్మి,పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## అత్తాపూర్‌లో ఘనంగా మేడే వేడుకలు..

**రాజేంద్రనగర్,మే01 (సూర్యరేఖ)** మేడే వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా అత్తాపూర్ పిల్లర్



నెంబర్ 162 లేబర్ ఆఫీస్ దగ్గర మే డే సందర్భంగా కార్మికులతో పాటు జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వనం శ్రీరామ్ రెడ్డి,బంగి శీను,జంగయ్య,సలీం,ఆటో యూనియన్ యాదయ్య,భవన నిర్మాణ గ్రేటర్ ప్రెసిడెంట్ కే.చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక








**విజయవంతంగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నిక**

**చేగుంట,మే 01(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ కోశాధికారి, తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ మెంబెర్ శ్రీతొడుపునూరి రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టం సంగమేష్, మెదక్,జిల్లా కోశాధికారిగా గరిపల్లి శ్రీనివాసులు, తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఆర్. శ్రీనివాస్ అధ్యక్షతన మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ జనరల్ బాడీ మీటింగ్ లో గురువారం నూతన కార్యవర్గంగా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ల కోరిక మేరకు విజయవంతంగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.ఈ జనరల్ బాడీ మీటింగ్ కి రాష్ట్రం నలుమూలల నుండి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్,లు అందరూ ఈ మీటింగ్ లో పాల్గొన్నారు.మొదటగా అందరు జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాన్ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.అనంతరం ధన్వంటరీ చిత్రపటానికి దీపాలు వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మెదక్ జిల్లా మెడికల్ అసోసియేషన్ ఎన్నికలలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఆర్. శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్,ఏఐఓసిడి మెంబర్లు ఏ.మృత్యుంజయ రెడ్డి,పి.వెంకటి,వి. శ్రీనివాస్ పి.కృష్ణకుమార్, ఏ.సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్ ఎంవినోద్ కుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. నరసయ్య, జి.వెంకటేశ్వర్లు తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్ జి.సుధాకర్,ల సమక్షంలో జిల్లాలో సుమారు 500 పైబడి మెడికల్ షాపుల కెమిస్ట్ హాజరై ఎంతో కాలంగా మెదక్ జిల్లా కెమిస్ట్,ల సమస్యలను ప్రతి క్షణం పరిష్కరిస్తూ వారికే ఎల్లప్పుడూ అందుబాటు లో ఉంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తు న్నామన్నారు. తొడుపునూరి రాజు అధ్యక్షులుగా, వట్టం సంగమేశ్ ప్రధాన కార్యదర్శిగా గరిపల్లి శ్రీనివాస్ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వారికి మెదక్ జిల్లా కెమిస్ట్రీ సోదరుల తరపున శుభాకాంక్షలు తెలపడం జరిగింది.




నూతనంగా ఎన్నిక వారు మాట్లాడుతూ..జిల్లాలో ఉన్న కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సోదరులకు ఏ సమస్య వచ్చినా వారు పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని,వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ లు పాల్గొన్నారు.

# చైతన్య స్ఫూర్తితో మేడే వేడుకలు





**మందమర్రి,మే 01(సూర్యరేఖ)** ఈ చాకిరి మేము చేయలేమని,పనిముట్లు కిందపడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించిన కార్మిక పోరాట పటిమకు నిదర్శనంగా చికాగో అమర వీరులను స్మరిస్తూ ప్రపంచ కార్మిక దినోత్సవ మేడే వేడుకలను గురువారం మందమర్రి పట్టణంలో పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పట్టణ అధ్యక్షులు ముఖ్య కూడల్లలో,ఏరియాలోని సింగరేణి గనులు,డిపార్టు మెంటులలో,కార్మిక సంఘాల కార్యాలయాలు ఎర్ర జెండాలతో రెపరెపలాడాయి.ఆయా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎర్రజెండాలు ఆవిష్కరించి చికాగో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని ఏఐటీయు సీ కార్యాలయంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్య నారాయణ సిఐటియు కార్యాలయంలో సిఐటియు డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్. నాగరాజు గోపాల్ హెచ్ఎంఎస్ కార్యాల యంలో హెచ్ఎమ్ఎస్ జిల్లా అధ్యక్షులు సుదర్శన్, ఐఎన్టియుసి కార్యాలయంలో ఏరియా నాయకులు దేవి భూమయ్య,పాత బస్టాండులో ఫ్లైఓవర్ కింద ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షుడు వడ్లకొండ రంజిత్ గౌడ్,ఎర్ర జండాలను ఆవిష్కరించి చికాగో అమర వీరులకు నివాళులర్పించారు.అనంతరం ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రామికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## పహల్గాం దాడి బాధకరం..

**ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ**

**మణికొండ,మే01(సూర్యరేఖ)**పహల్గాంలో తీవ్రవాదుల దాడి హేయమైందనిదని సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ అన్నారు.పెహల్గాంలో జరిగిన దాడిని నిరసిస్తూ మణికొండ పరిధిలోని ల్యాంకో హిల్స్ నుండి మర్రి చెట్టు కూడలి వరకు భారత్ మాతకి జై,టెర్రరిజం నశించాలి,దూద్ మాంగేతో ఖిర్ దేంగే కాశ్మీర్ మాంగేతో చీర్ దేంగే లాంటి నినాదాలతో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సందర్శకులపై దాడిచేసి కాల్పులు జరిపి 26 మందిని చంపడం,మరికొంత మందిని గాయపరచడం దారుణమని అన్నారు.ఇలాంటి పిరికిపంద చర్యతో దేశ ప్రజలను భయపెట్టలేరన్నారు. ఉగ్రవాదానికి తప్పక సమాధానం చెప్పడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫెడ్రేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ ప్రాంత అధ్యక్షుడు శరద్ సింగ్ ఠాకూర్,ఉపాధ్యక్షుడు శ్రీధర్ కర్ణాటపు,తెలంగాణ రియల్ ఎస్టేట్ సఫ్ఫరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లూరు శ్రీనివాస్,చైర్మన్ బండ రాంరెడ్డి ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు,కార్యదర్శి ఉపేంద్రనాథ్ రెడ్డి,షేక్ ఆరీఫ్,బొడ్డు శ్రీధర్,విశ్వగురు ట్రస్టు వేణుగోపాల్,టీచర్స్ ఫెడరేషన్ విజయ్ సింగ్,అమిత్ భరద్వాజ్ లతో పాటు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




## ఇతెహాద్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు..



**రాజేంద్రనగర్,మే01(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మేడే వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఇతెహాద్ యూనియన్ రాజేంద్రనగర్ సర్కిల్ రీజినల్ ప్రెసిడెంట్ షేక్ అహ్మద్ అన్నారు. గురువారం మేడే వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ డివిజన్ ఆఫీస్ వద్ద రాజేంద్రనగర్ ఇతెహాద్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఇతెహాద్ యూనియన్ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో రీజినల్ సెక్రటరీ ఎన్.లక్ష్మీనారాయణ,రీజినల్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రియాజుద్దీన్ రీజినల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి.జావిద్ ఖాన్,రీజినల్ ట్రేజరరు సయ్యద్,ఇమాదుద్దీన్,డివిజన్ ప్రెసిడెంట్ మీర్ బాసిత్ అలీఖాన్,జనరల్ సెక్రటరీ ఎండి.ఖాజా పాషా,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాస్ స్వామి ఆర్గ నైజింగ్ సెక్రటరీస్ ఎండి.జహంగీర్,షేక్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

**నల్లంపల్లి సొసైటీ డైరెక్టర్**



**అందోల్,మే01(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం యూసుఫ్ పూర్ గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని నల్లంపల్లి సొసైటి డైరెక్టర్ రమేష్ పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా రమేష్ పాటిల్ మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 6 గారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు.6 గ్యారెంటీలలో ప్రధానమైంది ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు.ఈ పథకంలో ఎలాంటి తప్పులు జరగకుండా ఇందిరమ్మ కమిటీ సభ్యుల తీర్మానం మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం నిజమైన అర్హులకే ఇండ్లు ఇస్తారని వెల్లడించారు.కావున అర్హులు అయినవారు ప్లాట్ కు సంబంధించిన పట్టా,పత్రం లేదంటే ప్రాపర్టీ టాక్స్ కట్టిన రిసిప్ట్,అలాగే కరెంట్ బిల్లు ఏది ఉన్న దాని ఆధారంగా ఇల్లు మంజూరు అవుతుందని తెలిపారు.ఇప్పటికే గ్రామంలో 6 మందితో కూడిన ఇందిరమ్మ కమిటీ వేయడం జరిగిందన్నారు.వారు ఇచ్చిన సర్వే ఆధారంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు చేయిస్తామని తెలిపారు.

## భీమ్ రావు మాల సంఘం కొత్వాల్ గూడ నూతన కమిటీ ఎన్నిక..



**రాజేంద్రనగర్,మే01(సూర్యరేఖ)**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం భీమ్ రావు మాల సంఘం కొత్వాల్ గూడ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షులుగా చేవెళ్ల గిరి,ప్రధాన కార్యదర్శిగా చేవెళ్ల రాకేష్,కోశాధికారిగా పిల్లి రాహుల్ కుమార్ ఉపాధ్యక్షులుగా పత్యారా రాములు,సిద్ధం విజయ్,చెరుకుల శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీగా నీరటి నర్సింహ్మా,చేవెళ్ల రాజేష్,పత్తి నర్సింగ్ రావు,పత్యారా శ్రీనివాస్,పంబాల చంద్రయ్య,పత్యారా శేఖర్,ఆవుల బెంజిమెన్,చేవెళ్ల కృష్ణ,చేవెళ్ల రమేష్,పిల్లి ప్రేమ్ రాజు,పత్యారా ఎలీషా నవీన్ కుమార్,ఆవుల కాలేబ్,పంబాల రాజు,చెరుకుల నర్సింహ్మా,చెరుకుల అంజయ్యలను ఎన్నుకున్నారు.నూతన కమిటీ తరపున ప్రజల సమస్యల పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు.



# ‘హిట్ 3’లోని వయెలెన్స్‌ని ఎంజాయ్ చేస్తారు

“హిట్ ఫ్రాంచైజీలో వచ్చిన ‘హిట్: ది ఫస్ట్ కేస్, హిట్: ది సెకండ్ కేస్’ రెండూ కూడా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్. ‘హిట్: 3’లో యాక్షన్, వయొలెన్స్ కథ డిమాండ్‌ని బట్టి వచ్చాయి. ఇది రెగ్యులర్ సినిమాల్లా ఉండదు. సహజంగా కుదిరిన కొన్ని అంశాలు విజిల్స్ వేయించేలా ఉంటాయి” అని హీరో నాని చెప్పారు. శైలేష్ కొలను దర్శకత్వంలో నాని, శ్రీనిధీ శెట్టి జంటగా నటించిన చిత్రం ‘హిట్: ది థర్డ్ కేస్’. యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమాపై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన ఈ సినిమా నేడు పాన్ ఇండియా స్థాయిలో విడుదలైంది. ఈ సందర్భంగా నాని పంచుకున్న విశేషాలు. ‘హిట్ 3’ షూటింగ్ కోసం దేశమంతా తిరిగాం. అలాగే ప్రమోషన్స్ కోసం కూడా దేశం మొత్తం తిరిగాం... ఆడియన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది. ‘హిట్ 3’ చూడాలని వారు ఫిక్స్ అయిపోయారు. సినిమా విడుదల కాక ముందే అలాంటి ఒక ?పాజిటివ్ వైబ్ రావడం చాలా హ్యాపీగా ఉంది. ఈ చిత్రంలోని వయొలెన్స్ డిస్ట్రబ్ చేసేలా ఉండదు. ‘సలార్’ సినిమాలోని యాక్షన్‌ని ఎంజాయ్ చేసినట్లు ‘హిట్ 3’ యాక్షన్‌ని కూడా ఎంజాయ్ చేస్తారు. చిన్నపిల్లలు ఈ సినిమా చూడొద్దనే ‘ఎ’ సర్టిఫికెట్ ఇచ్చారు. నా కొడుక్కి కూడా ఈ మూవీ చూపించను. ఈ సినిమా నేనే చేయడానికి కారణం ఏంటి? అనేది సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకే అర్థం అవుతుందని భావిస్తున్నాను. వయొలెంట్ సినిమాలు చేయడాన్ని నేను ట్రాన్స్‌ఫర్మేషన్‌గా చూడటం లేదు. ప్రతి సినిమానీ కొత్త జానర్‌లో చేయాలని ప్రయత్నం చేస్తాను. ‘జెర్సీ, హాయ్ నాన్న, దసరా’... ఇప్పుడు ‘హిట్ 3’... ఇవన్నీ వైవిధ్యమైన జానర్లలో చేసిన సినిమాలే. ‘హిట్ 3’ వైవిధ్యమైన జానర్ సినిమా. అన్ని వర్గాలు అని కాకుండా ఓ వర్గం ప్రేక్షకులను మెప్పించినా కచ్చితంగా సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది. నేను నా పనిని చాలా ఎంజాయ్ చేస్తాను. అందుకే నాకు రా అండ్ ఇంటెన్స్ క్యారెక్టర్స్ చేయడం కష్టంగా అనిపించదు. శైలేష్ కొలను ‘హిట్’ లాంటి ఇంటెన్స్ యాక్షన్ సినిమాలు తీస్తున్నాడు కానీ, తన మాటల్లోనే జోకులు పేలిపోతుంటాయి. తనకి ఒక మంచి కామెడీ స్క్రిప్ట్ రాయమని చెప్పాను. ఈ మధ్య ప్రేక్షకులు థియేటర్స్‌కి రావడం లేదని తరచుగా వింటున్నాం. ఆ మాట తప్పు. వారిని థియేటర్లకు రప్పించే కంటెంట్‌తో సినిమాలు తీయడం మేకర్స్ బాధ్యత. ‘హిట్ 3’ అడ్వాన్స్ టికెట్ బుకింగ్స్ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. మన సినిమా మాత్రమే హిట్ కావాలనుకోవడం తప్పు. అన్ని సినిమాలు బాగా ఆడితేనే మన సినిమా ఇంకా బాగా ఆడుతుంది. ఇండస్ట్రీలోని వారందరూ అన్ని సినిమాలూ హిట్టవ్వాలని కోరుకోవాలి.. అప్పుడే ఇండస్ట్రీ బాగుంటుంది. ఇక చిరంజీవిగారి అభిమాని అయిన నేను ఆయనతో సినిమా నిర్మించనున్నానంటే ఇంకా జీర్ణించుకోలేకపోతున్నా (నవ్వుతూ).. ఇదొక ప్రౌడ్ మూమెంట్. శ్రీకాంత్ ఓదెల చెప్పిన కథ చిరంజీవిగారికి నచ్చడంతో ఆయన చేసేందుకు ఒప్పుకున్నారు. నా తర్వాతి సినిమా ‘ప్యారడైజ్’ కూడా సరికొత్త కథాంశంతో ఉంటుంది.

## దాని మీద గట్టిగా రియాక్ట్ అవ్వాలని ఉంది.. కాని ఎందుకు ఈ గొడవలు అంటున్న బన్నీ వాసు



అల్లు కాంపౌండ్ సపోర్ట్‌తో నిర్మాతగా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు బన్నీ వాసు. నిర్మాతగా ఆయన తీసే సినిమాలకి ప్రేక్షకాదరణ బాగానే ఉంటుంది. ఇక సినిమా ప్రమోషన్స్ సమయంలో ఆయన చేసే కామెంట్స్ కొన్ని వివాదాస్పదం కూడా అవుతుంటాయి. తాజాగా బన్నీ వాసు శాంతి సందేశం నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. తన సోషల్ మీడియా పేజ్‌లో బన్నీ వాసు.. ఓ విషయం మీద గట్టిగా రియాక్ట్ అవ్వాలని అనిపిస్తుంది. కాని ఇప్పుడు ఎందుకీ గొడవలు . శాంతి.. శాంతి.. శాంతి..!’ అంటూ పోస్ట్ పెట్టారు. దీంతో ఆయన దేనిపై తన అసహనాన్ని వెళ్లగక్కారనే దాని గురించి సోషల్ మీడియాలో చర్చ సాగుతోంది. బన్నీ వాస్ ఏ అంశంపై ఇలాంటి కామెంట్ చేశారా అనే దానిపై చర్చ నడుస్తుంది.. అయితే.. ఇటీవల సింగిల్ ట్రైలర్‌లో కొన్ని డైలాగ్స్ వివాదానికి దారి తీయగా.. దీనిపైనే ఆయన పోస్ట్ పెట్టారని కొందరు ముచ్చటించుకుంటున్నారు. సింగిల్ మూవీ డైలాగ్ వివాదం ఏంటంటే ట్రైలర్‌లో.. శ్రీవిష్ణు ‘శివయ్యా..’ అని అరుస్తూ ఉంటాడు. దానిపై విష్ణు అసంతృప్తిగా ఉన్నారనే టాక్ వినిపించింది. అందుకు కారణం మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప టీజర్‌లో ఆయన శివయ్య అని గట్టిగా అరిచారు. దానిపై తెగ ట్రోలింగ్ నడిచింది. దానిని బేస్ చేసుకొనే సింగిల్’ ట్రైలర్‌లోనూ శ్రీ విష్ణు ‘శివయ్యా’ అంటూ వెటకారం చేసేలా అరవడం , ట్రైలర్ చివర్లో ‘మంచు కురిసిపోతుందని’ అంటూ శ్రీవిష్ణు డైలాగ్ చెప్పడం కూడా కొంత వివాదాస్పదం అయింది. వివాదం ముదురుతుంది అనుకున్న సమయంలో శ్రీ విష్ణు వీడియో విడుదల చేస్తూ.. కన్నప్ప టీమ్ మేము వాడిన డైలాగ్స్ కి హార్ట్ అయ్యారని తెలిసింది. అది కావాలని చేసింది కాదు. తప్పుగా కన్వే కావడంతో వెంటనే మేము స్పందించి ఆ డైలాగ్స్ తీసేస్తున్నాము. ఆ డైలాగ్స్ సినిమాలో కూడా ఉండవు. హర్ట్ చేద్దామనే ఉద్దేశం అయితే లేదు. ప్రజెంట్ జనరేషన్ వాడే సినిమా రిఫరెన్స్ లు, మీమ్స్ సినిమాలో ఎక్కువగా ఉన్నాయి. ఆ ప్రాసెస్ లోనే చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, అల్లు అరవింద్ గార్ల డైలాగ్స్ కూడా వాడాము. ఒక పాజిటివ్ గానే కామెడిగానే ఇవన్నీ చేసాము. అలాంటివి మీకు ఎవరికైనా ఇబ్బంది కలిగిస్తే సారీ అని అన్నాడు.

## శర్వానంద్ పీరియాడిక్ ఫిలిం.. ‘భోగి’ కాన్సెప్ట్ వీడియో రిలీజ్



ఇరవై ఎకరాల్లో శర్వానంద్ ‘భోగి’ ఆరంభించారు. శర్వానంద్ హీరోగా సంపత్ నంది దర్శకత్వంలో కేకే రాధామోహన్ నిర్మిస్తున్న చిత్రానికి ‘భోగి’ టైటిల్ ఖరారైంది. ఈ రూరల్ బ్యాక్‌డ్రాప్ పీరియాడికల్ యాక్షన్ సినిమాలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుండగా మరో హీరోయిన్ డింపుల్ హయతి ఓ లీడ్ రోల్ చేస్తున్నారు. కాగా ‘ఫస్ట్ స్పార్క్’ అంటూ ఈ సినిమా కాన్సెప్ట్ వీడియోను విడుదల చేసి, ఈ సినిమాకు ‘భోగి’ టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లుగా, బుధవారం నుంచి ఈ సినిమా చిత్రీకరణ మొదలైనట్లుగా యూనిట్ వెల్లడించింది. “1960 నేపథ్యంలో ఉత్తర తెలంగాణ–మహారాష్ట్రల ప్రాంతంలో వింటేజ్ సెట్టింగ్‌తో ‘భోగి’ సినిమా అద్భుతంగా ఉంటుంది. ప్రొడక్షన్ టీమ్ ఆరు నెలలు కష్టపడి, దాదాపు 20 ఎకరాల్లో భారీ సెట్ వేశారు. విధి, పోరాటం, మార్పు, తిరుగుబాటు అంశాల మేళవింపుతో ఈ సినిమా కథనం ఉంటుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమాను రిలీజ్ చేస్తాం. ఈ సినిమాకు కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్‌గా చేస్తున్నారు” అని చిత్రబృందం పేర్కొంది.



## కింగ్... జాకీ... క్వీన్

దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తీ తరేజా లీడ్ రోల్స్‌లో నటిస్తున్న సినిమా ‘కేజేక్యూ: కింగ్ జాకీ క్వీన్’. 1990 నేపథ్యంలో సాగే ఈ పీరియాడికల్ క్రైమ్ డ్రామాకు కేకే దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను హీరో నాని లాంచ్ చేశారు. ‘ఈ సిటీ, గన్ను... రెండూ ఒక్కటే. యవ్వని చేతిలో ఉండతో వాని మాట వింటది’, ‘మగాడు గెలుచుకుంటాడు. కానీ వాడు లాక్కుంటాడు. మరి... నువ్వేంటి?’ ‘పెద్దదైనా చిన్నదైనా రిస్క్ ఒక్కటే... చేసేదేదో పెద్దగా చేద్దాం... వాళ్లో.. మనమో...’ అనే డైలాగ్స్ టీజర్‌లో ఉన్నాయి. రాజు పాత్రలో దీక్షిత్ శెట్టి, క్వీన్‌గా యుక్తీ తరేజా, జాకీ ?త్రలో శశి ఓదెల నటించారు. అనంతరం హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ%–% “నాలో ఉన్న ప్రతిభను ?ోత్సహిస్తూ, నన్ను స?ోర్ట్ చేస్తున్న తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డాం” అని తెలి?రు. “దీక్షిత్, శశి నాకు మంచి మిత్రులై ?ోయారు. ఈ సినిమాకి మీ అందరి సపోర్ట్ కావాలి” అని చెప్పారు యుక్తీ తరేజా. “ఈ సినిమా చాలా ఎగ్జైటింగ్‌గా ఉంటుంది” అని పేర్కొన్నారు శశి. “ఈ సినిమా గురించి చెప్పడం కంటే మీరు (ఆడియన్స్) చూస్తేనే బాగుంటుందని నా ఫీలింగ్. సినిమా రిలీజ్ తర్వాత నేను మాట్లాడతాను” అన్నారు కేకే. ఛాయాగ్రాహకుడు నాగేశ్ మాట్లాడారు. ఈ సినిమాకు సంగీతం: పూర్ణచంద్ర తేజస్వి.

## హిట్ 4 హీరో అలా తెలిసింది.. ఏసీపీ వీరప్పన్‌గా చెన్నై సూపర్ కింగ్ ఫ్యాన్



హిట్ ఫ్రాంచైజీలో వస్తున్న ప్రతి సినిమా కూడా ప్రేక్షకులకి మంచి కిక్ ఇస్తుంది. నాని నిర్మాణంలో ఈ చిత్రాలు రూపొందుతుండగా, ప్రతి సినిమా కూడా ఒకటిని మించి ఇంకోటి అనేలా ఉంది. హిట్1 లో విశ్వక్ సేన్ నటించగా, ఆ మూవీ చివరిలో హిట్ 2 హీరో అడివి శేష్ అని రివీల్ చేశారు. ఇక ‘హిట్ 2’ క్లైమాక్స్ తర్వాత సీన్‌లో ‘హిట్ 3’లో హీరోగా అర్జున్ సర్కార్ పాత్ర నేచురల్ స్టార్ నాని చేస్తున్నట్టు రివీల్ చేశారు. హిట్ 3 చిత్రం ఈ రోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పటికే అమెరికాలో ప్రీమియర్స్ పడ్డాయి. మూవీ చూసిన వారందరు కూడా మూవీపై పాజిటివ్‌గానే స్పందిస్తున్నారు. ఇక ‘హిట్ 4’లో హీరోను ‘హిట్ 3’ ఎండింగ్‌లో చూపించడం విశేషం. ‘హిట్ 4’లో హీరో కార్తీ అని కొన్ని రోజుల క్రితం సోషల్ మీడియాలో ప్రచారం నడిచింది. కార్తీకి సంబంధించిన కొన్ని సన్నివేశాలని హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో షూట్ చేయడంతో ఆ విషయం బయటకు వచ్చింది. మూవీ లీక్స్‌పై దర్శకుడు శైలేష్ కొలను సోషల్ మీడియా వేదికగా కూడా అసంతృప్తి వ్యక్తం చేశాడు. అయితే హిట్ 3 రిలీజ్ సందర్భంగా హిట్ 4 హీరోని అఫీషియల్‌గా ప్రకటించారు. సీపీ వీరప్పన్ పాత్రలో కార్తీ ఛార్జ్ తీసుకున్నారు. త్వరలో సిల్వర్ స్క్రీన్ మీద రిపోర్ట్ చేయనున్నారు. మరో ఆసక్తికర విషయం ఏంటంటే%ా% ‘హిట్ 4’లో చెన్నై సూపర్ కింగ్స్ అభిమానిగా కార్తీ సందడి చేయనున్నారు. కార్తీ గతంలో చాలా సార్లు పోలీస్ ఆఫీసర్‌గా నటించాడు. మాస్ మహారాజ్ రవితేజ హీరోగా రాజమౌళి తీసిన ‘విక్రమార్కుడు సినిమాని ‘ఖాకి పేరుతో రీమేక్ చేశారు. ఈ సినిమా తెలుగులోనూ హిట్ అయ్యింది. త్వరలో విడుదల కానున్న ‘వా వాతియార్’లోనూ ఆయనది పోలీస్ రోల్. అందులో కామెడీ చేయనున్నారు. అయితే కార్తీకి తమిళంతో పాటు తెలుగులోను క్రేజ్ ఉంది. ఆయన చేస్తున్న హిట్ 4 చిత్రం తెలుగుతో పాటు తమిళంలో సందడి చేయనుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,